WELCOME TO THE SCHOOL OF
EDU APPROACH
EDU APPROACH PROFESSIONALS PVT. LTD.
WISDOM FOR NATION
EXPERT FACULTY | ONLINE CLASSES | FOCUSED APPROACH | GLOBAL OUTLOOK | SUCCESS DRIVEN
5 YEARS OF TRANSFORMING AMBITIONS INTO ACHIEVEMENTS

మానేరు
జనత ®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

సమస్య ఏదైనా
జనం కోసం జనత..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనత..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ప్రోత్సాహకులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

11.10.2026 ఆదివారం Sunday | సంపుటి (Volume): 11 సంచిక (Issue) : 165 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar

కమల బంధంలో అంబానీ!

బీజేపీకి ప్రచారం చేసే సంస్థకు భారీ నిధులు

విరాళాల సేకరణలో రిలయన్స్‌కు చెందిన ఓ కంపెనీ

రూ.385 కోట్లు ఇచ్చిన అంబానీ

'స్టార్ లింక్' వ్యవహారంలో రిలయన్స్‌పై మస్క్ అక్కసు

పత్రికలు, చానళ్ల కథనాల స్క్రీన్ షాట్లతో పోస్టులు

తిప్పికొట్టిన భారత్

నిష్పక్షపాతంగానే నిబంధనలు

టెలికం మంత్రి జ్యోతిరాదిత్య

3

అమెరికాకు రష్యా డీజిల్

పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడాక ఆంక్షలు ఎత్తివేసిన ట్రంప్

జెలెన్‌స్కీ ఆగ్రహం..రష్యా దాడులు పెరగొచ్చని ఆందోళన

3

రాష్ట్రంలో తీవ్రంగా ఎల్‌నినో

పంటలు వేయొద్దు.. తాగడానికి నీళ్లు, కొందామన్నా కరెంటు దొరకడం లేదు

ఈ స్థితిలో యాసంగి పంటలు వేస్తే దారుణంగా ఉంటుంది

కావాల్సినన్ని పనిదినాలు కల్పిస్తాం.. అదనపు రేషన్ ఇస్తాం

రాష్ట్రంలోని రైతులకు విజ్ఞప్తి చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్

మంత్రులతో భేటీ రోజు రాష్ట్రవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్

1500 మెగావాట్లు కామన్ పూల్ నుంచి ఇవ్వాలని కేంద్రానికి వినతి

60-40 నిష్పత్తిలో రైతులకు పరిహారం అందిద్దామంటూ ప్రతిపాదన

ఖరీఫ్ పంటల రక్షణకు సంకల్పం.. గ్రామ, రాష్ట్ర కమిటీల ఏర్పాటు

విద్యుత్తును, నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు అవగాహన

సీఎం రేవంత్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశంలో నిర్ణయాలు

జనతా న్యూస్, హైదరాబాద్, అక్టోబరు 10 : రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. దీనికి అవసరమైన కార్యాచరణను అమలు చేయడానికి సిద్ధమవుతోంది. ముఖ్యంగా, పంటలు, తాగునీరు, విద్యుత్తు వంటి కీలక సమస్యలపై దృష్టి సారించింది. ఈ గడ్డు కాలం నుంచి ఎలా గట్టెక్కాలన్న దానిపై సీరియస్‌గా ఆలోచిస్తోంది. జూబ్లీహిల్స్‌లోని

మిగతా 2 లో

జెన్‌జీపై ఉక్కుపాదం

సీజేపీ 'చలో జంతర్‌మంతర్' మీద సర్కార్ ఆంక్షలు

విమానం నుంచి దిగక ముందే అభిజీత్ దీప్కే, సౌరవ్‌దాస్, రంకా అరెస్టు

సంఘీభావం తెలిపిన కేజ్రీ, మమత, విజయన్, మాణిక్ సర్కార్‌లపై నిర్బంధం

ధ్రువ్‌రాఠీ హౌస్ అరెస్ట్.. పోలీసుల అదుపులో 7 వేల మంది.. ఇంటర్నెట్ బంద్

ఢిల్లీకొచ్చే 250 రైళ్ల రద్దు.. 45 మెట్రోస్టేషన్ల మూసివేత.. 30 వేల మంది బలగాలు

నిరసనకారులపై ప్రైవేటు వ్యక్తుల దాడులు

పట్టనట్లు చోద్యం చూసిన పోలీసులు

సీజేపీ ప్లాన్ బీ.. ఉద్యమానికి అజింక్యా నేతృత్వం.. ఉద్యమం ఆగదు: అజింక్యా

దేశంలో సూపర్ ఎమర్జెన్సీ: మమత

నిర్బంధకాండపై ఐరాస ఆందోళన

రేపు ఢిల్లీలో ఇండి కూటమి ప్రదర్శన: కాంగ్రెస్

ఉద్యమకారులను విడుదల చేయకపోతే మళ్లీ నిరాహారదీక్ష: సోనమ్ వాంగ్‌చుక్

మీ వెంటే మేం.. పోరాడండి: రాహుల్ గాంధీ

4

ఏకంగా 30 వేల మందికిపైగా పోలీసులు, సాయుధ బలగాల మోహరింపు, నలుగురు కూడా గుమిగూడకుండా నిషేధాజ్ఞలు, మొబైల్ ఇంటర్నెట్ సేవల నిలిపివేత, 45 మెట్రో స్టేషన్ల మూసివేత, దాదాపు 250 రైళ్ల రద్దు, రోడ్ల మీద అడుగడుగునా బారికేడ్లు, గగనతలంలో డ్రోన్లతో నిఘా, నలుగురు మాజీ సీఎంలతోపాటు ఎక్కడికక్కడ జెన్‌జీ నిరసనకారుల అరెస్టులు, గృహ నిర్బంధాలు..శనివారం దేశ రాజధాని ఢిల్లీలో పరిస్థితి ఇదీ. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ చలో జంతర్‌మంతర్‌కు సీజేపీ పిలుపునిచ్చిన నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఢిల్లీని అష్టదిగ్బంధనం చేసింది.

రేడియల్ రహదారి టెండర్లలో భారీ కుంభకోణం

నచ్చినవారికే కాంట్రాక్టులు ఇచ్చుకున్నరు

తకువకు బిడ్లు వేసినోళ్లను పకన పెట్టిండ్రు

రూ.వందల కోట్ల ప్రజాధనానికి నష్టం

టెండర్లు రద్దు చేసి విచారణ జరుపాలి

బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్.. ప్రభుత్వానికి బహిరంగ లేఖ

3

సంక్షేమ పథకాలే మనకు బలం

మూడున్నర కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం చేస్తున్నాం

నవంబర్ 19న ఇందిరమ్మ బీమా పథకాన్ని తెస్తున్నాం

ప్రతి పట్టభద్రుడినీ ఓటర్గా నమోదు చేయించండి

రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

కాంగ్రెస్ శ్రేణులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపు

2

వాళ్లను ఓడించి తీరుతాం

మోదీ, షా, భాగవత్, జ్ఞానేశ్, దోవల్.. వీరందరి సహజ స్వభావం పిరికితనం

మోదీ 50 వేల మంది పోలీసులను పిలిపించినా వెనక్కి తగ్గం: రాహుల్

రాజ్యాంగం మీద దాడి చేస్తున్న వ్యక్తులు, రాజ్యం ఓడిపోకతప్పని పరిస్థితులను సృష్టిస్తాయని.. విద్యార్థులు, యువత ఉద్యమాన్ని కొనసాగించాలని ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ తో, మోదీతో గత పదేళ్లుగా పోరాడుతున్న తనకు వారి గురించి పూర్తి అవగాహన ఉందని పేర్కొంటూ.. మోదీ, అమిత్‌షా, మోహన్ భాగవత్, జ్ఞానేశ్‌కుమార్, అజిత్ దోవల్.. వీరందరి సహజ స్వభావం పిరికితనమని చెప్పారు.

4

ఎంగిలిపూల గౌరమ్మ వెలిసెనమ్మా మా వాడలోన..

సంప్రదాయ వస్త్రాల్లో మహిళలు బతుకమ్మలతో కదిలారు. చుట్టూ చేరి ఆటపాటలతో గౌరమ్మను కొలుస్తుంటే సమయమే తెలియలేదు. చీకట్లు ముసురుతుండగా బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేసి పాటలు పాడుకుంటూ ఇళ్లకు కదిలారు. ఇలా ఎంగిలిపూల బతుకమ్మ రోజే సంబురాలు నింగినంటాయి!

ఎక్సైజ్ శాఖకు మళ్లీ ఆయుధాలు

ప్రతిపాదనలు పంపేందుకు రంగం సిద్ధం

గతంలో నక్సల్స్ భయంతో వెనక్కి ఇచ్చిన అధికారులు

హైదరాబాద్, అక్టోబరు 10 : రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి స్మగ్లర్ల ఆగడాలు పెరుగుతుండటం, ఎక్సైజ్ సిబ్బందిపై దాడులు తీవ్రమవుతున్న నేపథ్యంలో ఆ శాఖకు మళ్లీ ఆయుధాలు కేటాయించే దిశగా కీలక అడుగు పడింది. మంత్రి జూపల్లి కృష్ణారావు ఏడాది క్రితం ఎక్సైజ్ సిబ్బందికి ఆయుధాలు ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో దానిపై సమగ్ర ప్రతిపాదనలు పంపేందుకు రంగం సిద్ధమయింది. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ క్యూర్ పరిధిలోని ఆ శాఖ అధికారులతో ఈ విషయంపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఆయుధాలు కేటాయించడానికి అంగీకరిస్తే.. ఏ స్థాయి అధికారులకు ఇవ్వాలనే దానిపై అభిప్రాయాలు సేకరించారు. గతంలో నక్సల్స్ ప్రభావం ఉన్న సమయంలో భద్రతా కారణాల దృష్ట్యా ఎక్సైజ్ సీఐ స్థాయి అధికారుల వద్ద ఉన్న ఆయుధాలను వారే స్వచ్ఛందంగా ప్రభుత్వానికి వెనక్కి అప్పగించారు. కాలక్రమేణా పరిస్థితులు మారుతూ వచ్చాయి. ప్రస్తుతం డ్రగ్స్, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ గంజాయి అక్రమ రవాణా విపరీతంగా పెరిగిపోవడం, స్మగ్లర్లు ఎక్సైజ్ సిబ్బందిపై దాడులకు పాల్పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవలే నిజామాబాద్‌లో తనిఖీల సమయంలో అక్రమార్కులు మహిళా కానిస్టేబుల్‌ను వాహనంతో ఢీకొట్టి ప్రాణాలు తీసిన ఘటన కలకలం రేపింది. ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో సిబ్బంది ఆత్మరక్షణకు, విధుల్లో భద్రతకు ఆయుధాలు తప్పనిసరి అనే అభిప్రాయం బలపడింది. ప్రభుత్వం నుంచి అనుమతి వస్తే పోలీస్ శాఖతో పూర్తి సమన్వయంతో వెళ్లాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. బార్లు, మద్యం షాపుల ఎక్సైజ్ రెంటల్ ఫీజుల వసూలు, కొత్త బార్ల దరఖాస్తుదారులకు గైడెన్స్ వంటి పరిపాలనాంశాలపై కూడా చర్చించారు. అడిషనల్ కమిషనర్ సయ్యద్ యాషిన్ ఖురేషి, ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ అంజన్‌రావుతో పాటు పలువురు అధికారులు సమావేశంలో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

విదేశాలకూ సన్నబియ్యం ఎగుమతులు

పౌరసరఫరాలశాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్, అక్టోబరు 10 : తెలంగాణ నుంచి విదేశాలకు కూడా సన్నబియ్యం ఎగుమతులు చేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర చెప్పారు. ఫిలిప్పీన్స్‌లోని మనీలాలో జరుగుతున్న ఇంటర్నేషనల్ రైస్ కాన్ఫరెన్స్- 2026లో ప్రపంచ వ్యవసాయ రంగ ప్రముఖులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంలో తెలంగాణ సాధించిన పురోగతిని వివరించిన ఆయన.. అంతర్జాతీయ బియ్యం కొనుగోలుదారులు, వ్యాపార సంస్థలు తెలంగాణతో నేరుగా భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు.

నువ్వు బతికే ఉన్నావా? పురుగుల మందు తాగలేదా?

ఓ రైతునుద్దేశించి గజ్వేల్ తహసీల్దార్ వ్యాఖ్యలు

సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో

ఆరు నెలల క్రితం జరిగిన విషయమన్న రైతు

తహసీల్దార్ వల్లే తన భూ సమస్య పరిష్కారమైందని రైతు వెల్లడి

రైతుతో చనువుతోనే మాట్లాడానన్న తహసీల్దార్

గజ్వేల్ : తన భూమికి సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కోరిన ఓ రైతునుద్దేశించి తహసీల్దార్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఘటన సిద్దిపేట జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని గజ్వేల్ మండలం మక్తమాసాన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు ఏసును ఉద్దేశించి ఆ మండల తహసీల్దార్ స్వామి, 'బతికే ఉన్నావా నువ్వు? పురుగుల మందు తాగలేదా?' అంటూ వ్యాఖ్యానించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో తహసీల్దార్ తీరు పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అయితే ఆ వీడియో ఇప్పటిది కాదని, తహసీల్దార్‌కు, తనకు మధ్య ఆ సంభాషణ ఆరు నెలల క్రితం జరిగిందంటూ రైతు ఏసు శనివారం ఓ వీడియో విడుదల చేశారు. తహసీల్దార్ స్వామి చొరవ తీసుకొని తన సమస్యను పరిష్కరించారని తెలిపారు. ఏసు కుటుంబ సభ్యులకు చెందిన భూమి రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణలో పోతుండగా.. ఆరు నెలల క్రితం క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించడానికి తహసీల్దార్ స్వామి అక్కడికి వెళ్లారు. ఈ సందర్భంగా రైతు ఏసు ఆయన వద్దకు వచ్చి.. తన భూమికి సంబంధించి బంధువులతో సమస్య ఉందని, దానిని పరిష్కరించాలని కోరారు. లేదంటే పురుగుల మందు తాగడం తప్ప తనకు మరో మార్గం లేదంటూ వాపోయారు. అనంతరం తహసీల్దార్ స్వామి తన కార్యాలయంలో మక్తమాసాన్‌పల్లి రైతులతో మాట్లాడుతున్న సమయంలో.. ఏసు మాటలను ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. అయితే 30 ఏళ్ల గొడవకు తహసీల్దారే పరిష్కారం చూపారని, ఆయన వల్లే తమకు భూసేకరణ పరిహారం డబ్బులు వచ్చాయని ఏసు తెలిపారు. మరోవైపు తనకు రైతులంటే అమితమైన ప్రేమ ఉందని, ఆ రైతుతో ఉన్న చనువుతో అలా అన్నానే తప్ప.. వేరే ఉద్దేశం లేదని తహసీల్దార్ స్వామి తెలిపారు. దగ్గరుండి ఆయన సమస్య పరిష్కరింపజేశానన్నారు. కాగా, తాము నేరుగా రైతుల సమస్యల్ని పరిష్కరిస్తుండడంతో.. కొందరు వ్యక్తులు తమకు గిట్టుబాటు కావడం లేదన్న అక్కసుతో ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు. వీడియోలో కొంత భాగాన్ని మాత్రమే కట్ చేసి వైరల్ చేశారని ఆరోపించారు.

మంత్రాల నెపంతో తల్లిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కొడుకు

అక్కడికక్కడే మృతి.. నిందితుడి అరెస్టు

టేక్మాల్, అక్టోబరు 10 : గ్రామంలో మరణాలకు తన తల్లి చేసిన మంత్రాలే కారణమని నమ్మిన ఆమె తనయుడు... ఆమెను అంతం చేస్తేనే మరణాలు ఆగుతాయన్న ఆలోచనతో పెట్రోల్ పోసి సజీవదహనం చేశాడు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎల్లుపేటలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కర్రె సాయవ్వ(40) కూలి చేసుకుంటూ జీవిస్తోంది. ఆమె భర్త కొన్నేళ్ల క్రితం మరణించగా, కుమారుడు దుర్గేశ్ హైదరాబాద్‌లో ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. దుర్గేశ్.. కొన్నాళ్లుగా స్వగ్రామానికి వచ్చి ఉంటున్నాడు. తల్లి సాయవ్వ మంత్రాలు చేయడం వల్లే ఇటీవల గ్రామంలో కొందరు చనిపోయారని అనుమానించిన దుర్గేశ్.. రెండు రోజుల క్రితం ఆమెతో గొడవ పడ్డాడు. గ్రామంలో శుక్రవారం పెద్ద మనుషుల పంచాయితీ పెట్టి.. ఇదే విషయం చెప్పాడు. దీంతో పెద్దలు సైతం అతడిని మందలించారు. శనివారం సాయంత్రం మద్యం తాగి ఇంటికి వచ్చిన దుర్గేశ్.. సాయవ్వపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. కాలిన గాయాలతో ఆమె అక్కడికక్కడే మరణించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రాష్ట్రంలో తీవ్రంగా ఎల్‌నినో ప్రభావం

మొదటి పేజీ తరువాయి

తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం ఎల్‌నినో ప్రభావంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు ఇచ్చిన క్షేత్రస్థాయి నివేదికలను పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి ఓ నిర్ణయానికి వచ్చారు. ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్రమైన సంక్షోభం నెలకొందని, ఈ దృష్ట్యా రబీ సీజన్‌లో ఎలాంటి పంటలు వేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేయనున్నారు. నిజానికి, ఈనెల 12న ఎల్‌నినో ప్రభావంపై మంత్రులతో సీఎం సమావేశాన్ని నిర్వహించాల్సి ఉంది. కానీ.. అదే రోజు ఏఐసీసీ ఢిల్లీలో నిరసన కార్యక్రమాన్ని చేపడుతోంది. దీనికి సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఎంపీలు, ఇతర కీలక నేతలంతా తరలి వెళ్లనున్నారు. ఫలితంగా, 12న నిర్వహించాల్సిన సమావేశం వాయిదా పడింది. అయినా, సీఎం రేవంత్ త్వరలోనే దానిని నిర్వహించనున్నారు. అదే రోజు 'పంటలు వేయొద్దు' అని రైతులకు సీఎం విజ్ఞప్తి చేయనున్నారు. ఆ రోజు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లోని రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. '

'ఎల్‌నినో పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో తాగడానికి నీళ్లు దొరకడం లేదు. కొందామన్నా విద్యుత్తు దొరకడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో పంటలు వేస్తే.. పరిస్థితులు మరీ దారుణంగా ఉండే ప్రమాదముంది. రబీ సీజన్‌లో పంటలకు నీరు అందకపోవచ్చు. రైతాంగం ఇప్పటికే ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొంటోంది. ఉన్న నీటిని కూడా పంటలకు వినియోగిస్తే తాగునీటికి చాలా సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. మీరు పంటలు వేయకుండా ఉంటే.. ఉన్న నీటిని తాగునీటికి వినియోగిస్తాం. కావాల్సినన్ని రోజులు పని దినాలు కల్పిస్తాం. అదనపు రేషన్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కానీ... మీరు మాత్రం పంటలు వేయొద్దు" అని సీఎం రేవంత్ వివరించనున్నారు.

కేంద్ర సహాయం కోసం విజ్ఞప్తి

మంత్రులతో సమావేశాన్ని నిర్వహించే రోజే.. సహాయం కోసం కేంద్రానికి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేయనున్నారు. రాష్ట్రంలో రబీ పంటలను రైతులు సాగు చేయడం లేదని, ఈ దృష్ట్యా అన్ని రకాలుగా ఆదుకోవాలని కేంద్రాన్ని కోరనున్నారు. ముఖ్యంగా.. రాష్ట్రంలో తీవ్రమైన విద్యుత్తు సమస్య నెలకొంటున్నందున కామన్ పూల్ కింద రాష్ట్రానికి 1500 మెగావాట్ల విద్యుత్తును అందించాలని డిమాండ్ చేయనున్నారు. రబీ సీజన్‌లో రైతులు పంటలు వేసే అవకాశం లేనందున.. ఆ నష్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు. పరిహారం కింద కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు భరించేలా చూద్దామంటూ విజ్ఞప్తి చేయనున్నారు. ఇందుకోసం అఖిలపక్ష నేతలను ఢిల్లీకి తీసుకెళ్లే ఆలోచన ఉన్నట్లు సమాచారం.

పంటల రక్షణకు గ్రామ కమిటీలు

ప్రస్తుత ఖరీఫ్ పంటలను పరిరక్షించడానికి గ్రామ స్థాయిలో కమిటీలు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతు సంఘాలు, స్వయం సహాయక మహిళా సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులతో ఈ కమిటీలను వేస్తారు. ఖరీఫ్ పంటలు మరో రెండు నెలల్లో చేతికి రానున్నాయి. ఇప్పుడు నీటి ఆవశ్యకత చాలా ఉంది. అందుకే, ఉన్న నీటిని పొదుపుగా ఎలా వాడుకోవాలన్న దానిపై ఈ కమిటీలు గ్రామాల్లో సూచనలు, సలహాలు ఇస్తాయి. అదే రకంగా రాష్ట్రంలో మంత్రులు, ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీ రబీ పంటలను వేయకుండా రైతులకు సూచనలు చేస్తుంది.

తక్షణ చర్యలకు ప్రణాళికలు ఇవ్వండి: సీఎం

ఎల్‌నినో ప్రభావంతో అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు తలెత్తుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో తక్షణ చర్యలకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి ఉండటంతో చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా తాగు, సాగు నీరు, వ్యవసాయం, విద్యుత్తు సమస్యల విషయంలో సరైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాల్సిందేనని స్పష్టం చేశారు. "ఎల్‌నినో ప్రభావంతో రాబోయే సంక్షోభాన్ని ముందుగా గుర్తించకపోతే భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించాలి. రాబోయే 8 నెలలు కీలకం. ప్రతి కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలి. రాబోయే రోజుల్లో విద్యుత్తు సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం ఉంది. అవసరమైన విద్యుత్తు కొనుగోలుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేయడానికైనా సిద్ధంగా ఉంది. కానీ... మార్కెట్‌లో విద్యుత్తు అందుబాటులో లేదు. అందుకే అందుబాటులో ఉన్న విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలి. విద్యుత్తు ఆధారిత పనులను సాధ్యమైనంత వరకు తాత్కాలికంగా వాయిదా వేయండి. ఎల్‌నినో ప్రభావంపై సినిమా, మీడియా, కళాజాతలతోపాటు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించండి" అని సూచించారు. ఖరీఫ్ పంట చేతికొచ్చే వరకు నీటి కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. భవిష్యత్తులో నీటి సమస్య తీవ్రతరం కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.

త్వరలో మంత్రులతో ప్రత్యేక సమావేశం

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై త్వరలో మంత్రులతో ప్రత్యేక సమావేశంలో చర్చించనున్నట్లు సీఎం తెలిపారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు చెప్పారు. "రాష్ట్రంలో దాదాపు 215 మండలాల్లో వర్షాభావ పరిస్థితులున్నాయి. కరువు మండలాల ప్రకటనతోపాటు తగినంత ఆర్థిక సాయాన్ని అందించాల్సి ఉంది. దీనిపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రూ.20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని కేటాయించాలని కోరింది" అని గుర్తు చేశారు.

వీబీజీ-రామ్‌జీ పథకంలో భాగంగా 125 రోజుల ఉపాధికి అదనంగా మరో 50 రోజుల ఉపాధి కల్పించాలని కేంద్రాన్ని కోరాలని అధికారులకు సీఎం సూచించారు. దసరా తర్వాత గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. పరిస్థితులను సమీక్షించేందుకు వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే మనకు బలం

మూడున్నర కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం చేస్తున్నాం

నవంబర్ 19న ఇందిరమ్మ బీమా పథకాన్ని తెస్తున్నాం

ప్రతి పట్టభద్రుడినీ ఓటర్గా నమోదు చేయించండి

రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

కాంగ్రెస్ శ్రేణులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపు

ఖమ్మం : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మనకు బలమని, రాబోయే ఎన్నికల్లో అనే మనకు ప్రధాన అస్త్రాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజా ర్టీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఉద్య మంలా చేపట్టి, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయిం చాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించాలంటే పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని భట్టి అన్నారు. జిల్లా స్థాయి సమావేశం అనంతరం ఐదు శాసనసభ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించాలని. ఆ తర్వాత మండల, గ్రామస్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేసి పట్టభద్రులు ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి శాసనసభ నియోజక వర్గానికి సీనియర్ నాయకులను ఇన్చార్జిగా నియమించి, వారి ఆధ్వ ర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గతంలో ఓటరుగా నమోదైన వారు సైతం ప్రస్తుత ఎన్నికల ప్రక్రియకు అనుగుణంగా మళ్లీ నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు కోటి 15 లక్షల కుటుంబాలు ఉండగా, దాదాపు కోటి 6 లక్షల కుటుంబాలకు చెందిన 3 కోట్ల 42 లక్షల మందికి ప్రతి నెలా ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సుమారు 72 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఆర్థిక సహాయం అందించామన్నారు. గృహజ్యోతి పథకం కింద సుమారు 53 లక్షల మందికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని సుమారు 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొ న్నారు. విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో సుమారు 12.5 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబ ర్స్ మెంట్ నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. సొంతింటి కలను నిజం చేసే = దుకు అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్టు - తెలిపారు. ఇందిరమ్మ జయంతి సందర్భంగా నవంబర్ 19న ఇంది రమ్మ బీమా పథకాన్ని ప్రారంభించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. కుటుంబానికి ఆదాయాన్ని సమకూర్చే పెద్ద వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే, ఆ కుటుంబానికి రూ.5 లక్షల బీమా సాయం అందించేలా ఈ పథకాన్ని రూపొందిస్తున్నామని వివరించారు.

సర్వోత్తమ్ రెడ్డిది కాంగ్రెస్తో సుదీర్ఘ అనుబంధం

రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో సుదీర్ఘ అనుబంధం ఉందని పేర్కొన్నారు. రాంరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి వంటి నాయకుల కుటుంబం పార్టీకి అవసరమైన ప్రతి సంద ర్భంలో అండగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ కోసం నిబద్ధతతో పనిచేసి న ఈ కుటుంబాన్ని పార్టీ ఎప్పటికీ మరిచిపోదని చెప్పారు. సర్వోత్తమ్ రెడ్డిని కేవలం ఒక అభ్యర్థిగా కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా భావిం చి ఆయన విజయం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత తీసు కోవాలని పిలుపునిచ్చారు. సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలి పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్ట రాగమయి, కోరం కనకయ్య, అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తది తరులు ప్రసంగించారు.

SCHOOL OF
EDU APPROACH
EDU APPROACH PROFESSIONALS PVT. LTD.

— Where Excellence Meets Innovation in Education! —

Big Dreams. Right Guidance. Brighter Future.

JEE | NEET | IIT FOUNDATION
2026 - 2027

Foundation Today, Success Tomorrow!

FOCUS
DISCIPLINE
CONSISTENCY
SUCCESS

Learn Practice Grow Succeed

ADMISSIONS OPEN
NEW ONLINE BATCHES
Expert Guidance. Concept Clarity. Proven Results.



YAMSANI SHIVA KUMAR
Chairman & Chief Mentor – Physics
24+ Years of Excellence in Teaching & Mentoring

LIVE ONLINE CLASSES | EXPERT FACULTY | WEEKLY TESTS | PERSONALIZED MENTORING | PERFORMANCE ANALYSIS

JEE
MAINS & ADVANCED

WE TEACH
PHYSICS
- Mechanics
- Waves & Optics
- Modern Physics
- Thermodynamics
- Electricity & Magnetism
- Physical Chemistry
- Inorganic Chemistry
- Organic Chemistry

MATHEMATICS
- Algebra
- Trigonometry
- Sequence & Series
- Calculus
- Vector 3D
- Coordinate Geometry
- Probability
- Statistics

Concept Building | Problem Solving
PYQ Practice | Mock Tests | Doubt Sessions

NEET

WE TEACH
PHYSICS
- Mechanics
- Waves & Optics
- Modern Physics
- Thermodynamics
- Electricity & Magnetism

CHEMISTRY
- Physical Chemistry
- Inorganic Chemistry
- Organic Chemistry

BIOLOGY
- Botany (Class 11 & 12)
- Human Physiology
- Plant Physiology
- Zoology (Class 11 & 12)
- Genetics & Evolution
- Ecology & Environment

NCERT Based Teaching | Concept Clarity
NEET PYQs | Test Series | Doubt Solving

IIT FOUNDATION
CLASSES 6 - 10 (ALL BOARDS)

WE TEACH
MATHEMATICS
- Number System
- Geometry
- Data Handling
- Algebra
- Mensuration
- Logical Reasoning

SCIENCE
- Physics Fundamentals
- Life Sciences
- Experiments & Activities
- Chemistry Basics
- Earth & Space

Strong Concepts | Regular Assessments
Olympiad Foundation | Performance Analysis

OUR PROMISE
- Conceptual Learning
- Regular Tests & Analysis
- Result Oriented Approach
- Individual Attention
- Holistic Development

Together for a Brighter Tomorrow

Edu Approach Professionals Pvt. Ltd.
+91 94904 55545
eduapproach@gmail.com
www.schoolofeduapproach.com

SCAN TO KNOW MORE

TAKE THE RIGHT STEP TOWARDS YOUR DREAM!
We Guide. You Achieve.

CALL / WHATSAPP NOW
94904 55545
WhatsApp for Enquiries

SCAN TO ENQUIRE

GUIDING MINDS | BUILDING FUTURES | CREATING POSSIBILITIES

రేడియల్ రహదారి టెండర్లలో భారీ కుంభకోణం

నచ్చినవారికే కాంట్రాక్టులు 3,296 కోట్ల ఇచ్చుకున్నరు

తకువకు బిడ్లు వేసినోళ్లను పకన పెట్టింండ్రు

రూ.వందల కోట్ల ప్రజాధనానికి నష్టం

టెండర్లు రద్దు చేసి విచారణ జరుపాలి

బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

డిమాండ్.. ప్రభుత్వానికి బహిరంగ లేఖ

హైదరాబాద్, అక్టోబర్ 10 : రూ.3,296 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన రేడియల్ రోడ్-2 టెండర్ల వ్యవహారంలో భారీ స్కామ్ ఉన్నదని, దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. బుద్వేల్ నుంచి కొడంగల్ సమీపంలోని జాతీయ రహదారి వరకు చేపట్టిన గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే టెండర్లలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపిం చారు. పనులను ప్యాకేజీలుగా విభజించి, ముందుగా నిర్ణయించుకున్న సంస్థలకే కట్టబెట్టారనే అనుమానాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. తకువ ధరకు బిడ్లు వేసిన సంస్థలను పకనపెట్టి, ఎకువ ధరలకు కోట్ చేసిన సంస్థలకు పనులు కేటాయించడంపై సమగ్ర విచారణ జరుపాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ శనివారం బహిరంగ లేఖ రాశారు. బుద్వేల్ వద్ద ఔటర్ రింగ్‌రోడ్ నుంచి కొడంగల్ సమీపంలోని ఎన్‌హెచ్-167ఎన్ వరకు 81.15 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి మూడు ప్యాకేజీలుగా టెండర్లు పిలిచారని తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ 30తో బిడ్ల దాఖలుకు గడువు ముగియగా, అక్టోబర్ 8 నాటికే సాంకేతిక మూల్యాంకనం, బిడ్డర్ల అర్హతల పరిశీలన, ఆర్థిక బిడ్ల పరిశీలన, కేటాయింపుల ప్రక్రియ పూర్తయినట్టు సంబంధిత పత్రాల్లో పేర్కొన్నారని వెల్లడించారు. సెలవులు మినహాయిస్తే కేవలం ఐదు పని దినాల్లోనే రూ.3,296 కోట్ల ప్రాజెక్టుకు సంబంధించిన 13 బిడ్ల పరిశీలన, అర్హతల నిర్ధారణ, కేటాయింపుల ప్రక్రియ ఎలా పూర్తిచేశారని ప్రశ్నించారు. ప్రతి సంస్థ సమర్పించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారా? నిర్ణయాలకు అవసరమైన ఆధారాలను నమోదు చేశారా? అనేది ప్రభుత్వం వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.

అంచనా కంటే ఎక్కువ ధరకు కేటాయింపు

ప్యాకేజీ-1ను ఎన్‌సీసీ లిమిటెడ్‌కు రూ.1,286.03 కోట్లకు కేటాయించారని, ఇది అంచనా వ్యయం కంటే 3.95 శాతం అధికమని సంబంధిత పత్రాల్లోనే పేర్కొన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ప్యాకేజీ-2 బీవీఎస్ఆర్‌కు, ప్యాకేజీ-3 జీకేసీకి దకినట్టు తెలిపారని వెల్లడించారు. అయితే మిగతా ప్యాకేజీల పూర్తి ఆర్థిక వివరాలు ఎందుకు బహిర్గతం చేయలేదని ఆయన ప్రశ్నించారు.

ఒకే సంస్థకు ఒక ప్యాకేజీలో అర్హత.. మరోచోట అనర్హత ఎలా?

మూడు ప్యాకేజీల్లో బిడ్డర్ల అర్హతల నిర్ధారణకు ఒకే విధమైన ప్రమాణాలు అనుసరించారా? అని కేటీఆర్ నిలదీశారు. సంబంధిత పత్రాల ప్రకారం, ప్యాకేజీ-1లో జీకేసీని అనర్హంగా ప్రకటించినప్పటికీ, ప్యాకేజీ-3లో అర్హత కల్పించారని తెలిపారు. బీవీఎస్ఆర్‌కు ప్యాకేజీ-1, ప్యాకేజీ-2ల్లో అర్హత కల్పించి, ప్యాకేజీ-3లో తిరసరించారని పేర్కొన్నారు. ఒకే సంస్థకు వేర్వేరు ప్యాకేజీల్లో భిన్నమైన నిర్ణయాలు తీసుకో వడానికి కారణాలేమిటో ప్రభుత్వం వివరించాలని కోరారు. ప్యాకేజీ-3లో రూ.1,034 కోట్ల విలువైన పనులకు ఇద్దరు బిడ్డర్లు మాత్రమే అర్హత సాధించినట్టు పేర్కొన్నారని గుర్తుచేశారు. అతి తకువ ధరకు బిడ్లు వేసినట్టు చెప్తున్న సుశీ ఇన్‌ఫ్రా అండ్ మైనింగ్ లిమిటెడ్‌ను మూడు ప్యాకేజీల్లోనూ అనర్హులుగా ప్రకటించడంపై ఆ సంస్థ అభ్యంతరం వ్యక్తంచేసిందని పేర్కొన్నారు. దీని వల్ల మూడు ప్యాకేజీల్లో కలిపి రాష్ట్రానికి సుమారు రూ.600 కోట్ల నష్టం వాటిల్లుతుందని ఆ సంస్థ తరఫున కోర్టులో సమర్పించిన వాదనల్లో పేర్కొన్నదని తెలిపారు.

ఆరోపణలపై ప్రభుత్వం స్పందించాలి

హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ చేపడుతున్న భారీ టెండర్లలో తమను దూరంగా ఉంచుతున్నారని, బిడ్డర్లు తమకు అనుకూలంగా వ్యవహరించకపోతే సాంకేతిక కారణాలతో అనర్హత వేటు వేస్తున్నారని కొందరు తెలంగాణ కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారని కేటీఆర్ ఆ లేఖలో ప్రస్తావించారు. సంస్థలను అనర్హులుగా ప్రకటించడానికి కారణాలు, పరిశీలించిన అర్హత పత్రాలు, అధికారుల నిర్ణయాలకు సంబంధించిన రికార్డులను బహిర్గతం చేయాలని అన్నారు. రేడియల్ రోడ్-1 టెండర్లపైనా పారదర్శకతకు సంబంధించి ప్రశ్నలు తలెత్తుతున్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు రూ.591 కోట్లుగా పేరొంటూ, అంచనా వ్యయం కంటే సుమారు 15శాతం అధిక ధరకు కేటాయింపు జరిగిందని సంబంధిత పత్రాల్లో ప్రస్తావించినట్టు తెలిపారు. రెండు రేడియల్ రోడ్లకు సంబంధించిన అంచనా వ్యయాలు, బిడ్ల ధరలు, సంస్థల అర్హతలు, తుది కేటాయింపుల వివరాలను ప్రభుత్వం ప్రజల ముందుంచాలని కోరారు.

ప్రతి రూపాయికీ ప్రభుత్వం లెక చెప్పాలి

ప్రజాధనంతో చేపట్టే భారీ ప్రాజెక్టుల్లో పారదర్శకత ప్రభుత్వ బాధ్యత అని కేటీఆర్ స్పష్టం చేశారు. రేడియల్ రోడ్-2 టెండర్లలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు నిరాధారమైతే, ప్రభుత్వం సంబంధిత రికార్డులతో ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరారు. ప్రజల సొమ్ముతో చేపట్టే ప్రతి పనికి పూర్తి లెకలు చెప్పాలని, టెండర్ల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించాలని పేర్కొన్నారు.

కేసీఆర్ వల్లే ప్రగతిపథంలో తెలంగాణ

సిద్దిపేట ప్రజలు కేసీఆర్‌ను గెలిపించడం వల్లే తెలంగాణ.. జిల్లా సాకారం

పదేండ్ల ప్రగతి పండుగ సిద్దిపేట ప్రజలకే అంకితం

సిద్దిపేట దశాబ్ది ఉత్సవాల్లో మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, అక్టోబర్ 10 : 'నాడు సమైక్య పాలనలో తెలంగాణ ఉద్యమ జెండా ఎత్తిన కేసీఆర్‌ని నిలబెట్టి గెలిపించింది సిద్దిపేట గడ్డ.. ఆనాడు మీరు కేసీఆర్‌ని గెలిపించడం వల్లే తెలంగాణ వచ్చింది, స్వరాష్ట్రం సిద్ధించడం వల్లే జిల్లా ఏర్పాటై ఇంతటి అభివృద్ధి సాధ్యమైంది. ఈ అభివృద్ధి అంతా సిద్దిపేట మట్టి గొప్పతనం, ప్రజల గొప్పతనం.. అందుకే ఈ పదేండ్ల ప్రగతి పండుగను సిద్దిపేట ప్రజలకే సగర్వంగా అంకితం చేస్తున్నాను. కేసీఆర్ ఆశీస్సులు.. ప్రజల దీవెనలతో ఈ స్థాయిలో ఉండి ప్రజలకు సేవ చేస్తున్నా. చరిత్ర ఉన్నంతవరకు సిద్దిపేటలో చేసిన అభివృద్ధి పనులు నిలబడి ఉంటాయి. దేశంలో ఎకడికి వెళ్లినా సిద్దిపేట వాళ్లమంటే గౌరవం దకేలా అభివృద్ధి చేశాను' అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా ఏర్పడి పదేండ్లు పూర్తయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన శనివారం విపంచి కళానిలయంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో శాసనమండలి సభ్యుడు దేశపతి శ్రీనివాస్, ఆయాచితం శ్రీధర్, జర్నలిస్టు నాయకుడు విరాహత్ అలీ, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ తదితర నేతలతో కలిసి హరీశ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సిద్దిపేట సాహిత్య వైభవం, స్వరాష్ట్రంలో సాధించిన గుణాత్మక మార్పులు, భవిష్యత్తు ప్రణాళికలు వివరించారు. అనంతరం వర్తక, వాణిజ్య, వ్యాపార, వైశ్య సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రైస్‌మిల్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో, రూబీ నెక్లెస్ రోడ్డు కోమటి చెరువు వద్ద ఫుడ్ ఫెస్టివల్‌తోపాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో సిద్దిపేట మీదుగా ఉత్తర భారతానికి రైళ్లు నడవనున్నాయని చెప్పారు. హైదరాబాద్ నుంచి సిద్దిపేట మీదుగా దక్షిణ భారతానికి ప్రతి అరగంటకు ఒక రైలు నడుస్తుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల కాలంలో రైస్ మిల్లులపై అధికారుల దాడులు జరుగలేదని గుర్తుచేశారు.

సిద్దిపేటకు ఒక ప్రత్యేకత

రాష్ట్రంలో లేదా దేశంలో అవార్డుల జాబితా ఉంటే అందులో సిద్దిపేట పేరు లేకుండా అవార్డే ఉండదని హరీశ్‌రావు అన్నారు. అభివృద్ధి, హరితహారం, విద్య, వైద్యం, స్వచ్ఛతలోనే కాకుండా సాహిత్య రంగంలోనూ నంది పురసారం నుంచి జా తీయ సాహిత్య అకాడమీ వరకు సిద్దిపేటకు నిరంతరం అవార్డులు వస్తున్నాయని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యే అయిన కొత్తలో సిద్దిపేటలో కేవలం 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే పండేదని, నేడు గోదావరి జలాలు, కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమాని సాగు విస్తీర్ణం పెరిగి 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతున్నదని తెలిపారు. ఆయిల్‌పామ్ పంట అంటే ఏంటో తెలియని ఈ ప్రాంతంలో నేడు విరివిగా ఆయిల్‌పామ్ తో టలు విస్తరించి రైతులు అధిక లాభాలు గడిస్తున్నారని వెల్లడించారు. విద్యారంగంలో రావాల్సినవి ఇంకా రెండే ఉన్నాయని, ఒకటి ఎల్ఎల్‌బీ కాలేజీ, మరొకటి యూనివర్సిటీ.. రాబో యే పదేండ్లల్లో ఈ రెండింటిని కూడా తప్పకుండా సాధించి తీరుతామని భరోసా ఇచ్చా రు. కవులు ఏ పుస్తకం రాసినా సరే, దాన్ని స్వయంగా అచ్చు వేయించి ప్రచురించే పూర్తి బాధ్యతను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

నేడు సిద్దిపేటలో భారీ బహిరంగ సభ

సిద్దిపేట జిల్లా పదేండ్ల పండుగను పురస్కరించుకొని డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. సిద్దిపేట జిల్లా ఏర్పాటుకు కృషి చేసి, జిల్లాను సాకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు గ్రామగ్రామాన, పట్టణంలోని అన్ని వార్డుల్లో క్షీరాభిషేకాలు నిర్వహించాలని కోరారు.

వాతావరణ మార్పులతో ప్రమాదంలో ప్రజారోగ్యం

ఎల్‌నినోతో ఎండలు, వరదలు, కరువు ముప్పు

గర్భిణులు, తల్లులు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావం

ఈ పరిణామాలతో పేద దేశాల ప్రజలకే నష్టం

'ది లాన్సెట్'లో అధ్యయన ఆధారిత లేఖలో వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 10 : వాతావరణ మార్పులు 21వ శతాబ్దంలో మానవ ఆరోగ్యానికి అతిపెద్ద సవాళ్లలో ఒకటిగా మారుతున్నాయి. ఒకచోట తీవ్రమైన ఎండలు, మరో చోట కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదలు.. ఇంకొన్ని ప్రాంతాల్లో కరువు కరాళ నృత్యం.. ఇలా ప్రకృతి వైపరీత్యాల తీవ్రత పెరుగుతున్న కొద్దీ ప్రజారోగ్య వ్యవస్థల పై ఒత్తిడి అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం మరింత బలపడే అవకాశాల నేపథ్యం లో దక్షిణార్ధ గోళంలో తీవ్ర ఉష్ణ తరంగాలు, కరువు, వరదలు సంభవించే ప్రమాదం పొంచి ఉందని 'ది లాన్సెట్'లో ప్రచురితమైన అధ్యయన ఆధారిత లేఖ ఆందో ళన వ్యక్తం చేసింది. ఈ పరిణామాలు గర్భిణులు, తల్లులు, చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతోపాటు అంటువ్యాధుల వ్యాప్తి ముప్పు ను పెంచుతాయని హెచ్చరించింది. ప్రస్తుత వాతావరణ సంక్షోభాన్ని వెంటనే అంతర్జాతీయ ఆందోళనకర ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థకు, దాని సభ్య దేశాలకు విజ్ఞప్తి చేసింది. వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను భవిష్యత్తులో ఎదుర్కోవాల్సిన సమస్యలుగా మాత్రమే చూడలేమని స్పష్టం చేసింది. ఈ విపత్తులు ఒక ప్రాంతానికే పరిమితం కావడం లేదని, ఒక దేశంలో ప్రకృతి వైపరీత్యం సంభవిస్తే.. మరో దేశంలో ఆహార భద్రత, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యసేవలపై ప్రభావం పడే పరిస్థితులు నెలకొంటున్నాయని వివరించింది.

ఎల్‌నినోతో పెరగనున్న ముప్పులు..

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఎల్‌నినో ప్రభావం కూడా కీలకంగా మారింది. దీని ప్రభావం ప్రతి ప్రాంతంలో ఒకే విధంగా ఉండదని, కొన్ని ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు, వర్షాభావం ఏర్పడితే.. మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలు సంభవిస్తాయని లాన్సెట్ కథనం వెల్లడించింది. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఈ పరిణామాలు ప్రజారోగ్యానికి అదనపు సవాళ్లను విసురుతున్నాయని తెలిపింది. వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను భరించడంలో దేశాల మధ్య తీవ్ర అసమానతలు ఉన్నాయని పేర్కొంది. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలకు తక్కువ బాధ్యత వహించే అనేక అల్పాదాయ దేశాల ప్రజలే ఈ పరిణామాల వల్ల అధిక నష్టాలను ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. వాతావరణ మార్పులను నియంత్రించేందుకు ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలుగా చర్చలు, ఒప్పందాలు జరుగుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో చర్యలు ఆశించిన స్థాయిలో లేవని కథనం విమర్శించింది. రాజకీయ పరిణామాల కారణంగా గతంలో సాధించిన పురోగతి కూడా దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొంది.

ప్రపంచ ఆరోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించాలి

వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కోవడానికి ప్రపంచ దేశాలు మరింత సమన్వయంతో వ్యవహరించాలని లాన్సెట్ కథనం పిలుపునిచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిధిలో అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి (పీహెచ్ఈఐసీ)ని ప్రకటించే విధానాన్ని వాతావరణ సంక్షోభానికి కూడా వర్తింపజేయాలని ప్రతిపాదించింది. ఇప్పుడు సభ్యదేశాలు అధికారికంగా ఈ విధానాన్ని ప్రారంభించే దిశగా చర్య లు తీసుకోవాల్సిన సమయం వచ్చిందని అభిప్రాయపడింది. ప్రస్తుతం ఎబోలా సంబంధిత ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి కారణంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ వనరులపై ఒత్తిడి ఉన్నప్పటికీ, వాతావరణ సంక్షోభాన్ని నిర్లక్ష్యం చేయలేమని కథనం పేర్కొంది. విపత్తులు తారస్థాయికి చేరాక స్పందించడం కంటే, ప్రమాదాలను ముందుగానే అంచనా వేసి నివారణ చ ర్యలు చేపట్టడమే పీహెచ్ఈఐసీ వంటి వ్యవస్థల అసలు ఉద్దేశమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా సమన్వయంతో చ ర్యలు తీసుకుంటే నష్టాన్ని ఇప్పటికీ తగ్గించవచ్చని తెలిపింది.

రేపు ఢిల్లీకి సీఎం రేవంత్

ఇండియా కూటమి మహా ధర్నాలో పాల్గొననున్న ముఖ్యమంత్రి, మంత్రులు

హైదరాబాద్, అక్టోబరు 10 : సర్‌ను రద్దు చేసి, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో సోమవారం ఢిల్లీలో మహాధర్నా చేపట్టాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ధర్నాలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఢిల్లీ బయలుదేరివెళ్లనున్నారు. ఇందులో సీఎంతోపాటు మంత్రులందరూ భాగస్వాములు కానున్నారు. ఎల్‌నినోపై 12న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఉంటుందని తొలుత నిర్ణయించినా.. దీన్ని వాయిదావేశారు. ఢిల్లీ నుంచి సీఎం, మంత్రులు తిరిగొచ్చిన తర్వాతే ఎల్‌నినోపై క్యాబినెట్ సమావేశం జరగనుంది. కాగా, మహాధర్నా నేపథ్యంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ శ్రేణులన్నీ ఢిల్లీకి తరలిరావాలని ఏఐసీసీ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, సీనియర్ నాయకులందరూ ఆదివారం రాత్రి లేదా సోమవారం ఉదయానికల్లా ఢిల్లీ చేరుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ కోరారు. దీన్ని అత్యంత ప్రాధాన్యాంశంగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతితో భేటీ తర్వాతా.. రాహుల్ పచ్చి అబద్ధాలు చెప్పారు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మండిపాటు

హైదరాబాద్, అక్టోబరు 10 : రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ తర్వాత కూడా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పచ్చి అబద్ధాలు మాట్లాడారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు మండిపడ్డారు. 'ఓట్ చోరీకి సంబంధించి రాష్ట్రపతి ఆధారాలు అడిగారని రాహుల్‌గాంధీ స్వయంగా ప్రకటించారు. చేతిలో ఒక్క ఆధారం కూడా లేకపోవడంతో ఆయన ఇవ్వలేకపోయారు.. అయినా, ఓట్‌చోరీని రాష్ట్రపతి అంగీకరించారంటూ రాహుల్ పచ్చి అబద్ధాలు మాట్లాడారు. ఇది కాంగ్రెస్ దిగజారుడుతనానికి నిదర్శనం' అని ఆయన విమర్శించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అనుబంధ విభాగాల సమావేశంలో రాంచందర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దమ్ముంటే తొలగించిన ఓటర్ల పేర్లు వెల్లడించాలని సీఎం రేవంత్‌కు, రాహుల్‌కు సవాల్ చేశారు. తెలంగాణలో ఇటీవల పూర్తయిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై కాంగ్రెస్ దేశవ్యాప్తంగా పచ్చి అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర చేస్తోందని దుయ్యబట్టారు.

ఎంఎస్ఎంఈల కోసం 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'

సమస్యల పరిష్కారానికి నెలకోసారి గ్రీవెన్స్ డే: శ్రీధర్ బాబు

వికసిత్ భారత్ సాధనలో కీలకపాత్ర: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 10 : రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను (ఎంఎస్ఎంఈ) మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ విశ్వవ్యాప్తమయ్యేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ అవకాశాలు, పెట్టుబడుల అనుసంధానం తదితర అంశాల్లో ఎంఎస్ఎంఈలకు మార్గనిర్దేశం చేస్తామన్నారు. లఘు ఉద్యోగ్ భారతి(తెలంగాణ) ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్‌లో శనివారం నిర్వహించిన 'ఎల్ యూబీ ఎంఎస్ఎంఈ సౌత్ ఇండియా సమ్మిట్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఎంఎస్ఎంఈలు లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తూ పారిశ్రామికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. దేశంలోనే తొలిసారిగా ఎంఎస్ఎంఈ పాలసీని తీసుకొచ్చిన ఘనత తెలంగాణకే దక్కిందన్నారు. క్షేత్రస్థాయిలో ఇవి ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి ఆచరణాత్మక పరిష్కారాలు చూపించేందుకు నెలకోసారి ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈ ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ఎంఎస్ఎంఈలది కీలక పాత్ర అని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఎంఎస్ఎంఈలు కేవలం చిన్న పరిశ్రమలు కాదు.. దేశ పారిశ్రామిక రంగానికి బలమైన స్తంభాలు. ఉద్యోగ కల్పనలో, 2047 నాటికి వికసిత్ భారత్‌గా రూపుదిద్దడంలో ఎంఎస్ఎంఈ రంగం కీలకమైన ఇంజన్‌గా వ్యవహరించనుంది. పెద్దపెద్ద పరిశ్రమల ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యం కాదు.. గ్రామాలు, పట్టణాలు, పారిశ్రామిక ప్రాంతాల్లో అనేక ఎంఎస్ఎంఈలు పనిచేస్తేనే సాధ్యమవుతుంది.' అని అన్నారు.

ప్రజాస్వామ్య హక్కుల అణచివేతను ఖండిస్తున్నాం: మంత్రి పొన్నం

హైదరాబాద్, అక్టోబరు 10 : కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కుల అణచివేతను తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఓటు హక్కును కాపాడేందుకు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి ఓటర్ల హక్కులకు రక్షణ కల్పించాలన్నారు. ఓటు దొంగతనం జరుగుతోందన్న ప్రతిపక్షాల ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని పొన్నం డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిరసనకారులపై చేపడుతున్న నిర్బంధ చర్యలను తక్షణమే నిలిపివేయాలన్నారు.

విమానంలో అరెస్టు చేయడానికి యువకులు ఉగ్రవాదులా?

పోలీసులు విమానంలోకి దూరి యువకులను అరెస్టు చేయడానికి వారేమైనా ఉగ్రవాదులా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. నిరసనల్లో పాల్గొనేందుకు ముంబై నుంచి ఢిల్లీకి వచ్చిన సీజేపీ అధ్యక్షుడు అభిజిత్ దీప్కే తదితరులను విమానంలోనే అరెస్టు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం ఎమర్జెన్సీని మించి తలపిస్తోందని కూనంనేని విమర్శించారు.

జెన్‌జీపై ఉక్కుపాదం

సీజేపీ 'చలో జంతర్‌మంతర్' మీద సర్కార్ ఆంక్షలు

విమానం నుంచి దిగక ముందే అభిజీత్ దీప్కే, సౌరవ్‌దాస్, రంకా అరెస్టు

సంఘీభావం తెలిపిన కేజ్రీ, మమత, విజయన్, మాణిక్ సర్కార్‌లపై నిర్బంధం

ధ్రువ్‌రాఠీ హౌస్ అరెస్ట్.. పోలీసుల అదుపులో 7 వేల మంది.. ఇంటర్నెట్ బంద్

ఢిల్లీకొచ్చే 250 రైళ్ల రద్దు.. 45 మెట్రోస్టేషన్ల మూసివేత.. 30 వేల మంది బలగాలు

నిరసనకారులపై ప్రైవేటు వ్యక్తుల దాడులు

పట్టనట్లు చోద్యం చూసిన పోలీసులు

సీజేపీ ప్లాన్ బీ.. ఉద్యమానికి అజింక్యా నేతృత్వం.. ఉద్యమం ఆగదు: అజింక్యా

దేశంలో సూపర్ ఎమర్జెన్సీ: మమత

నిర్బంధకాండపై ఐరాస ఆందోళన

రేపు ఢిల్లీలో ఇండి కూటమి ప్రదర్శన: కాంగ్రెస్

ఉద్యమకారులను విడుదల చేయకపోతే మళ్లీ నిరాహారదీక్ష: సోనమ్ వాంగ్‌చుక్

మీ వెంటే మేం.. పోరాడండి: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : ఏకంగా 30 వేల మందికిపైగా పోలీసులు, సాయుధ బలగాల మోహరింపు, నలుగురు కూడా గుమిగూడకుండా నిషేధాజ్ఞలు, మొబైల్ ఇంటర్నెట్ సేవల నిలిపివేత, 45 మెట్రో స్టేషన్ల మూసివేత, దాదాపు 250 రైళ్ల రద్దు, రోడ్ల మీద అడుగడుగునా బారికేడ్లు, గగనతలంలో డ్రోన్లతో నిఘా, నలుగురు మాజీ సీఎంలతోపాటు ఎక్కడికక్కడ జెన్‌జీ నిరసనకారుల అరెస్టులు, గృహ నిర్బంధాలు..శనివారం దేశ రాజధాని ఢిల్లీలో పరిస్థితి ఇదీ. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ చలో జంతర్‌మంతర్‌కు సీజేపీ పిలుపునిచ్చిన నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఢిల్లీని అష్టదిగ్బంధనం చేసింది. ఢిల్లీ సరిహద్దుల నుంచి నిరసన వేదిక వరకు కనీవినీ ఎరుగని రీతిలో ఆంక్షలను విధించింది. విమానాశ్రయం రన్‌వేపై నుంచి మొదలుకొని ఢిల్లీలోని గురుద్వారా ప్రాంగణం వరకు ఎక్కడికక్కడ నిరసనకారులను భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ముఖగుర్తింపు వ్యవస్థలు, డ్రోన్లతో ప్రత్యేక నిఘా పెట్టి, బహుళ అంచెల బారికేడ్లను ఏర్పాటు చేసి మీడియా ప్రతినిధులు సైతం జంతర్‌మంతర్ చేరుకోలేని విధంగా పద్మవ్యూహాన్ని రచించారు. దీంతో ఢిల్లీ ఒక సైనిక కోటగా మారిపోయింది. జంతర్‌మంతర్ ధర్నాకు పిలుపునిచ్చిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, పార్టీ కీలక నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా.. శనివారం ఉదయం ముంబై నుంచి ఢిల్లీకి ఎయిరిండియా విమానంలో చేరుకోగానే.. ప్రయాణికులెవరూ విమానంలోకి దిగకముందే.. రన్‌వే మీద ఆగిన విమానంలోకి ఢిల్లీ పోలీసులు ప్రవేశించారు. వారిలో పలువురు మహిళా పోలీసులు ఉండటం విశేషం. జంతర్‌మంతర్ ధర్నాకు అనుమతి లేదని పేర్కొంటూ సీజేపీ నేతలను ముగ్గురినీ అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని ఒకే చోటికి కాకుండా వేర్వేరు ప్రాంతాలకు తరలించారు. విమానంలో తమ అరెస్టు సందర్భంగా.. దీప్కే పోలీసులతో మాట్లాడుతూ 'మేం అరెస్టుకు సిద్ధపడే వచ్చాం' అని చెప్పారు. సీజేపీ నాయకులను నేరస్థుల్లా అదుపులోకి తీసుకుంటున్నారని, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కూడా ఇలా వ్యవహరించలేదని, ఇది నియంతృత్వమేనని దీప్కే ఆరోపించారు.

నలుగురు మాజీ సీఎంల అరెస్టు

సీజేపీ ధర్నాకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ఇండియా కూటమి అగ్రనేతలను పోలీసులు అరెస్టు చేశారు. సౌత్ అవెన్యూ బస్టాండ్ వద్ద బైఠాయించిన పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీని, ఆ పార్టీ ఎంపీలు డెరెక్ ఓబ్రెయిన్, డోలాసేన్‌ను నిర్బంధించి ఓ బస్సులో తరలించారు. మోదీ సర్కారు తీరును మమత తూర్పారబడుతూ.. 'ఇది సూపర్ ఎమర్జెన్సీ' అని పేర్కొన్నారు. ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ తన నోటికి బ్యాండ్ ఎయిడ్ వేసుకున్నారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ నివాసాన్ని ఉదయం నుంచే పోలీసులు చుట్టుముట్టారు. నిరసనలో పాల్గొనేందుకు ఇంటి నుంచి బయటకురాగానే ఆయనను, ఆమ్‌ఆద్మీపార్టీ నేతలను పోలీసులు అరెస్టు చేసి తరలించారు. సీపీఎం అగ్రనేతలు, మాజీ సీఎంలు విజయన్, మాణిక్ సర్కార్, ఆ పార్టీ ఎంపీ జాన్ బ్రిట్టస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ఛత్రసాల్ స్టేడియానికి తరలించారు. ప్రముఖ విశ్లేషకుడు, యూట్యూబర్ ధ్రువ్‌రాఠీని గురుగ్రామ్‌లోని ఆయన నివాసంలోనే పోలీసులు ముందస్తుగా గృహనిర్బంధం చేశారు. విద్యార్థి సంఘం ఏఐఎస్ఏ నాయకురాలు నేహా బోరా, సీజేపీ న్యాయవ్యవహారాల విభాగం ఇంచార్జి రత్నాసింగ్, సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, స్వరాజ్ ఇండియా అధ్యక్షుడు యోగేంద్ర యాదవ్, సీపీఎం ప్రధాన కార్యదర్శి బేబీ, బృందాకారత్, దీపంకర్ భట్టాచార్య తదితరులను అరెస్టు చేశారు. హనుమాన్ ఆలయం, ఆకాశ్‌వాణి భవన్, సఫ్దర్‌జంగ్ ఫ్లైఓవర్, కేరళ హౌస్ తదితర ప్రాంతాల్లో గుమిగూడిన అనేక మంది నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొత్తమ్మీద, 7 వేల మందికిపైగా ఆందోళనకారులను నిర్బంధించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. సీజేపీకి మద్దతుగా ముంబైలో కూడా నిరసనలు జరిగాయి. ఇక్కడ గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ సహా 600 మందికి పైగా నిరసనకారులను అరెస్టుచేశారు.

అడుగడుగునా నిర్బంధం

పోలీసుల నిర్బంధం నుంచి తప్పించుకునేందుకు పలువురు ఆందోళనకారులు కన్నాట్‌ప్లేస్‌లోని ప్రసిద్ధ గురుద్వారా బంగ్లా సాహిబ్‌లో వెళ్లి తలదాచుకున్నారు. పోలీసులు లాఠీలు, తుపాకులతో లోపలికి చొరబడి నిరసనకారులను బయటకు ఈడ్చుకెళ్లారు. సీజేపీ ధర్నాకు సంఘీభావంగా న్యాయవాదులు సుప్రీంకోర్టు నుంచి జంతర్‌మంతర్ వైపు బయలుదేరగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా జోక్యం చేసుకుని న్యాయవాదులను విడిపించారు. సీజేపీ ధర్నా నేపథ్యంలో, జనపథ్ పరిసరాల్లో 4కిలోమీటర్ల పరిధిలో శుక్రవారం రాత్రి 10 గంటల నుంచి24 గంటలపాటు మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. 30 వేలమందికి పైగా సాయుధ బలగాలను మోహరించారు. రోడ్లపై స్పైక్ స్ట్రిప్స్, నాలుగు అంచెల కాంక్రీట్ బారికేడ్లను పోలీసులు ఏర్పాటు చేశారు. 45 మెట్రో స్టేషన్లను పూర్తిగా మూసివేశారు. ఇతర రాష్ట్రాల నుంచి శుక్రవారం బయలుదేరి శనివారానికి న్యూఢిల్లీకి చేరకునే సుమారు 250 రైళ్లను రద్దు చేశారు.

అమలులోకి సీజేపీ ప్లాన్ బీ

దీప్కే, సౌరవ్‌దాస్, అశుతోష్ అరెస్టు కాగానే సోషల్ మీడియాలో సీజేపీ వీడియో విడుదల చేసింది. తమను పోలీసులు అరెస్టు చేస్తే.. జంతర్‌మంతర్ ఉద్యమాన్ని సీజేపీ జాతీయ సంస్థాగత ఇంచార్జ్ అజింక్యా షిండే ముందుకు తీసుకెళ్తారని దీప్కే ఈ వీడియోలో వెల్లడించారు. అనంతరం, అజింక్యా షిండే ఓ వీడియోలో మాట్లాడుతూ.. సీజేపీ ఉద్యమం కొనసాగుతుందని, ఆదివారం జంతర్ మంతర్ దగ్గర నిరసన ప్రదర్శన ఉంటుందని ప్రకటించారు. మోదీ ప్రభుత్వ భయమే తమ సగం విజయాన్ని చాటుతోందన్నారు.

వాళ్లను ఓడించి తీరుతాం

మోదీ, షా, భాగవత్, జ్ఞానేశ్, దోవల్.. వీరందరి సహజ స్వభావం పిరికితనం

మోదీ 50 వేల మంది పోలీసులను పిలిపించినా వెనక్కి తగ్గం: రాహుల్

న్యూఢిల్లీ : రాజ్యాంగం మీద దాడి చేస్తున్న వ్యక్తులు, రాజ్యం ఓడిపోకతప్పని పరిస్థితులను సృష్టిస్తాయని.. విద్యార్థులు, యువత ఉద్యమాన్ని కొనసాగించాలని ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్‌తో, మోదీతో గత పదేళ్లుగా పోరాడుతున్న తనకు వారి గురించి పూర్తి అవగాహన ఉందని పేర్కొంటూ.. మోదీ, అమిత్‌షా, మోహన్ భాగవత్, జ్ఞానేశ్‌కుమార్, అజిత్ దోవల్.. వీరందరి సహజ స్వభావం పిరికితనమని చెప్పారు. విలన్లుగా మారిన వీరందరూ తమ చుట్టూ ఉన్న ప్రదేశం రోజురోజుకీ కుంచించుకుపోతున్న విషయాన్ని గుర్తిస్తున్నారని, ఆ పని తామే(ప్రతిపక్షాలు) చేస్తున్నామని తెలిపారు. 'మోదీ! మీకు నచ్చినట్లు చేసుకోండి. 10వేలు, 20వేలు, 50వేల మంది పోలీసులను పిలిపించండి. నాయకులందరినీ అరెస్టు చేయించండి. యువతనందరినీ అరెస్టు చేయించండి. మేం మిమ్మల్ని చుట్టుముడుతున్నాం. వెనక్కి తగ్గేదే లేదు. గత 10-15 ఏళ్లలో దేశానికి జరిగింది మళ్లీ ఎన్నడూ, ఎప్పటికీ జరగకుండా చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరించారు. భారతదేశ యువతను చూసి తాను గర్విస్తున్నానని, వారి వెంట తామంతా ఉంటామని చెప్పారు. ఈ మేరకు శనివారం రాహుల్ ఒక వీడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అంతకుముందు ఎక్స్‌లో ఒక పోస్ట్‌లో.. 'జ్ఞానేశ్‌కుమార్, ఈ ప్రభుత్వం వెళ్లిపోక తప్పదు. ఆ తర్వాతే ప్రజాస్వామ్యానికి మరమ్మతు పనులు మొదలవుతాయి' అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు జరుగుతున్న ఓ పెద్ద పోరాటంలో ఎన్నికల కమిషన్ వివాదం కూడా ఒక భాగమని పేర్కొన్నారు.

మోదీ మొగాంబో: మోదీ

విద్యార్థులు, యువతను కలిసేందుకు తాను చేపట్టిన 'ఛాత్రోంకీ గూంజ్' 6వ కార్యక్రమాన్ని శనివారం రాహుల్ చెన్నైలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ 1987లో విడుదలైన ప్రఖ్యాత బాలీవుడ్ సినిమా 'మిస్టర్ ఇండియా'లో విలన్ అమ్రిశ్‌పూరి పోషించిన 'మొగాంబో' పాత్రను మోదీతో పోల్చారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా, ఆర్ఎస్ఎస్ నేత భాగవత్ కలిసి గత పదిహేనేళ్లుగా దేశాన్ని భ్రష్టు పట్టించారన్నారు. బీజేపీ పాలకులు తమిళ భాష, సంస్కృతులపై దాడులకు పాల్పడుతున్నారన్నారని ఆరోపించారు.

వాళ్లు బందిపోట్లా: దీప్కే తల్లిదండ్రులు

తమ కుమారుడు అభిజీత్ దీప్కేతోపాటు ఎంతోమంది సీజేపీ నేతలను, యువ ఉద్యమకారులను ఢిల్లీలో పోలీసులు అరెస్టు చేయటంపై దీప్కే తల్లిదండ్రులు తీవ్రంగా స్పందించారు. 'ఢిల్లీలో అంతమంది పోలీసులను ఎందుకు మోహరించారో నాకు అర్థం కావటం లేదు. అది విద్యార్థులు, యువత నిరసన. శాంతియుత ప్రజా నిరసన అనేది పౌరుల భాగస్వామ్యంలో ఒక అంతర్భాగం. ఢిల్లీకి ఏమైనా చంబల్ లోయ నుంచి బందిపోట్లు వచ్చి చేరారా? నిజమైన బందిపోట్లు పార్లమెంటులో ఉన్నారు' అంటూ అభిజీత్ దీప్కే తండ్రి భగవాన్‌దీప్కే విమర్శించారు. దీప్కే తల్లి అనిత మాట్లాడుతూ, అహింసాయుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థుల మీద ఈ అణచివేత ఏమిటని ప్రశ్నించారు. తమ కుమారుడికి తాము పూర్తి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

కమల బంధంలో అంబానీ!

బీజేపీకి ప్రచారం చేసే సంస్థకు భారీ నిధులు

విరాళాల సేకరణలో రిలయన్స్‌కు చెందిన ఓ కంపెనీ

రూ.385 కోట్లు ఇచ్చిన అంబానీ

'స్టార్ లింక్' వ్యవహారంలో రిలయన్స్‌పై మస్క్ అక్కసు

పత్రికలు, చానళ్ల కథనాల స్క్రీన్ షాట్లతో పోస్టులు.. తిప్పికొట్టిన భారత్

నిష్పక్షపాతంగానే నిబంధనలు: టెలికం మంత్రి జ్యోతిరాదిత్య

న్యూఢిల్లీ: 'స్టార్ లింక్' వ్యవహారంలో రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీని లక్ష్యంగా స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ మాటల దాడి పెంచారు. బీజేపీకి రాజకీయంగా ప్రచారం చేసి పెట్టడానికి అంబానీ రూ.కోట్లు వెచ్చిస్తున్నారని ఆరోపించారు. బీజేపీకి సోషల్ మీడియాలో ప్రచారం చేసిపెడుతున్న ఓ సంస్థకు ముకేశ్ అంబానీ భారీగా నిధులు అందిస్తున్నారంటూ పత్రికలు, చానళ్లలో వచ్చిన కొన్ని కథనాల స్క్రీన్‌షాట్లను మస్క్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. రిలయన్స్‌తో సంబంధం ఉన్న ఓ కంపెనీ బీజేపీ రాజకీయ అవసరాల కోసం పెద్ద ఎత్తున విరాళాలను సేకరిస్తోందని మస్క్ ఆరోపించారు. 'ఫేస్‌బుక్‌లో బీజేపీకి ఆదరణ కోసం పనిచేస్తున్న కంపెనీకి రిలయన్స్ దన్నుగా ఎందుకుంది?' అంటూ 2022లో 'అల్ జజీరా' ఒక కథనం ప్రసారం చేసింది. రిలయన్స్ బీజేపీకి రూ. 385 కోట్లు, శివసేనకు రూ.25 కోట్లు ఎన్నికల బాండ్ల ద్వారా సమకూర్చిందంటూ 2024లో 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో ఒక కథనం వచ్చింది. ఈ రెండింటినీ షేర్ చేస్తూ, ముకేశ్ అంబానీపై ఎలాన్ మస్క్ తన అక్కసును వెళ్లగక్కారు. కొన్నిరోజులుగా అంబానీ లక్ష్యంగా మస్క్ విమర్శల దాడి సాగిస్తున్నారు. 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ అంబానీ..' అంటూ శుక్రవారం సంచలన వ్యాఖ్యతో మస్క్ పోస్టు పెట్టారు. ఉపగ్రహ ఇంటర్నెట్ రంగంపై తన గుత్తాధిపత్యం నిలుపుకొనేందుకు ముకేశ్ అంబానీ ప్రయత్నిస్తున్నారని ఆ పోస్టులో ఆరోపించారు. "భారత్‌లో స్టాక్ లింక్ ప్రవేశానికి వ్యతిరేకంగా శక్తివంతమైన ఆర్థిక ప్రయోజనాలు పనిచేస్తున్నాయి. ప్రభుత్వంలో పలుకుబడి కలిగిన సంపన్న వర్గాలు మా రాకను ఇష్టపడటం లేదు." అని విమర్శించారు. "నన్ను క్షమించండి అంబానీ గారు! భారత్‌కు మీరే నిజమైన బాస్ అని గ్రహించలేకపోయాను. భారత పౌరులను దోచుకునే అవకాశం వదులుకోవాలని మీరు అనుకోరు. అలాంటప్పుడు స్టార్ లింక్‌ను ఎలా అనుమతిస్తారు?" అంటూ వ్యాఖ్యానించారు.

మేం స్వతంత్రులం: జ్యోతిరాదిత్య

మస్క్ వరుస విమర్శలపై కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు స్పందిస్తూనే ఉంది. టెలికాం, ఉపగ్రహ సేవలకు సంబంధించిన నిబంధనలు నిష్పక్షపాతంగా, పక్కాగా రూపొందాయని వివరించింది. ఎంపిక పద్ధతిని అనుసరిస్తున్నామనేది అపోహ మాత్రమేనని తేల్చింది. ఎలాన్ మస్క్ 'స్టార్ లింక్', రిలయన్స్ 'జియో', భారతి 'వన్ వెబ్'... దేశంలో ఉపగ్రహ ఇంటర్నెట్ లైసెన్స్ పొందాయని కేంద్ర టెలికాం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వివరించారు. మరో సంస్థ అమెజాన్ ఆసక్తి వ్యక్తీకరణను ప్రకటించిందని తెలిపారు. రెవెన్యూ ఆధారంగా చార్జీలను నిర్ణయించి తర్వాత, స్పెక్ట్రమ్‌ను కేటాయిస్తామని తెలిపారు. రక్షణ షరతులను అంగీకరించే దాన్నిబట్టి వాటికి అనుమతులు లభిస్తాయన్నారు. ఏ రంగంలోనూ గుత్తాధిపత్యం భారత్ అంగీకరించబోదని తేల్చిచెప్పారు. తమకు వినియోగదారుల సౌకర్యమే ముఖ్యమన్నారు. "సాంకేతికత విషయంలో మేం స్వతంత్రులం. మా వినియోగదారులకు ప్రతి సేవనూ అందుబాటులో ఉంచుతాం. అన్ని కంపెనీల సర్వీసులు వారికి అందించడం లక్ష్యంగా మేం పనిచేస్తాం. అందులో ఏ సర్వీసు ను మార్కెట్‌నుంచి పొందాలో వినియోగదారే నిర్ణయించుకుంటారు" అని సింధియా వివరించారు.

అమెరికాకు రష్యా డీజిల్

పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడాక ఆంక్షలు ఎత్తివేసిన ట్రంప్

జెలెన్‌స్కీ ఆగ్రహం..రష్యా దాడులు పెరగొచ్చని ఆందోళన

వాషింగ్టన్ : రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తే భారీగా సుంకాలు విధిస్తాం అని ప్రపంచ దేశాలను బెదిరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనూహ్యంగా యూటర్న్ తీసుకున్నారు. అమెరికాలో మధ్యంతర ఎన్నికల సమయం దగ్గరపడుతున్న వేళ అందర్నీ ఆశ్చర్యపరుస్తూ రష్యా డిజిల్‌పై ఆంక్షలు ఎత్తివేశారు. అంతేకాకుండా అమెరికాకు డీజిల్ సరఫరా చేసేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఆయన ఒప్పందం చేసుకున్నారు. తమ దేశంతో పాటు ప్రపంచ దేశాలకు రష్యా డీజిల్ సరఫరా చేసుకోవచ్చు అంటూ అనుమతి ఇచ్చారు. శుక్రవారం పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడిన తర్వాత ట్రంప్ ఈ ఒప్పందాన్ని ట్రూత్ సోషల్‌లో ప్రకటించారు. 'పుతిన్‌తో చర్చలు అత్యంత విజయవంతంగా ముగిశాయి. మా ఒప్పందం ప్రకారం తక్షణం 3 లక్షల టన్నుల డీజిల్‌ను అమెరికాకు, ప్రపంచ మార్కెట్లకు రష్యా సరఫరా చేస్తుంది. నవంబరులో మరో 5 లక్షల టన్నులు, ఆ వెంటనే మరో 10 లక్షల టన్నులను సరఫరా చేస్తుంది. ఆ తర్వాత వాళ్ల రిఫైనరీల పరిస్థితిని బట్టి తక్కువ సమయంలోనే అదనంలో మరో 30 లక్షల టన్నులు డీజిల్‌ను రష్యా సరఫరా చేస్తుంది' అని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటన వెలువడిన నిమిషాల్లోనే అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ స్పందించింది. అమెరికాతో పాటు ప్రపంచ మార్కెట్లకు వచ్చే ఏడాది ఏప్రిల్ 7 వరకు డీజిల్ సరఫరా చేసేందుకు వీలుగా రష్యాపై ఆంక్షలు ఎత్తివేసింది. అయితే భారీగా పెరిగిన ఇంధనం ధరలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, మధ్యంతర ఎన్నికల్లో అది ప్రభావం చూపుతుందని ఒపీనియన్ పోల్స్ అంచనా వేసిన నేపథ్యంలో ట్రంప్ రష్యాపై ఆంక్షలు సడలించారు. దీనిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మండిపడ్డారు. రష్యా దాడులు పెరగొచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

నాకు 8 నోబెల్స్ రావాల్సింది!: ట్రంప్

వాషింగ్టన్: ఈ ఏడాది కూడా తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఆక్రోశం వెళ్లగక్కారు. శాంతి పురస్కారం తనకు కాకుండా వేరే వ్యక్తికి ప్రకటించడంపై చిందులు తొక్కారు. తనకు మించిన శాంతి దూత ఈ ప్రపంచంలోనే లేదు అన్నట్టు చెప్పుకునే ట్రంప్.. తన చిరకాల వాంఛ నెరవేరకపోవడంతో నార్వే నోబెల్ కమిటీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను పరిష్కరించిన ప్రతి యుద్ధానికి చూసుకుంటే.. తనకు ఎనిమిది సార్లు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాల్సి ఉందం టూ తనదైన శైలిలో మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం సిరాక్యూస్ నగరంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. అణ్వాయుధాలు కలిగిన భారత్, పాకిస్థాన్ యుద్ధానికి వెళ్లకుండా నివారించడం ద్వారా తాను 5 కోట్ల మంది ప్రాణాలు కాపాడానని కూడా చెప్పుకొచ్చారు. "మీ అధ్యక్షుడిగా నేను ప్రాతినిధ్యం వహిస్తున్న అమెరికాకు నోబెల్ శాంతి బహుమతి దక్కాల్సి ఉంది. అయితే అది జరగలేదు. ఇది నార్వేపై, అలాగే ఈ అవమానకరమైన, సిగ్గుచేటు నిర్ణ యం తీసుకున్న వారిపై చెరిగిపోని మచ్చగా మిగిలిపోతుంది" అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యతిరేకులైన, నిజానికి నాగరికతకు శత్రువులైన కొందరు తీవ్రవాద భావజాలం కలిగిన వ్యక్తుల వల్ల నోబెల్ శాంతి బహుమతి అప్రతిష్టపాలైందని వ్యాఖ్యానించారు. తనకు నార్వే ఈ బహుమతి ఇవ్వలేదనే విషయాన్ని తాను మర్చిపోనని ఆక్రోశించారు. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి భారతీయ మూలాలు కలిగిన, దక్షిణాఫ్రికాకు చెందిన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మాజీ చీఫ్ నవనీతం పిళ్లైకు వరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో "యూఎన్‌లో పనిచేసే ఒక ఉదార వ్యక్తికి, నాతో పాటు ఎవరూ ఎప్పుడూ వినని ఒక వ్యక్తికి నోబెల్ బహుమతి ప్రకటించారు' అంటూ ట్రంప్ తన అక్కసు వెళ్లగక్కారు.

గెలుపును లాగేసుకున్న హోప్

వెస్టిండీస్ కెప్టెన్‌పై గంభీర్ ప్రశంసలు!

రెండో టీ20లో భారత్‌తో మ్యాచ్ చేజారిపోయిందనుకున్న వేళ.. వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టుకు చారిత్రక విజయాన్ని అందించాడు. 250 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి టీమిండియాకు షాకిచ్చాడు. హోప్ ఆటతీరుపై భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసలు కురిపించాడు. అతడో ప్రపంచస్థాయి క్రికెటర్ అని కొనియాడాడు. రాంచీలో శుక్రవారం జరిగిన రెండో టీ20లో భారత్ తొలుత 5 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ తొలి ఓవర్లోనే రెండు వికెట్లు కోల్పోయింది. పవర్‌ప్లే ముగిసే సమయానికి 58 పరుగులకే మూడు వికెట్లు పడిపోయాయి. అయినా హోప్ ఏమాత్రం ఒత్తిడికి లోనుకాలేదు. షెర్ఫేన్ రూథర్‌ఫర్డ్‌తో కలిసి భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. హోప్ కేవలం 45 బంతుల్లో అజేయంగా 102 పరుగులు చేశాడు. మరోవైపు రూథర్‌ఫర్డ్ 37 బంతుల్లో 84 పరుగులతో విరుచుకుపడ్డాడు. వీరిద్దరూ కలిసి నాలుగో వికెట్‌కు 120 పరుగులు జోడించి మ్యాచ్‌ను వెస్టిండీస్ వైపు తిప్పారు. చివరకు ఆ జట్టు 18 బంతులు కాదు.. నాలుగు బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించింది. ఆరు వికెట్ల తేడాతో గెలిచి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. "షాయ్ హోప్ ప్రపంచస్థాయి క్రికెటర్. వన్డేల్లోనే కాదు.. టీ20ల్లోనూ అతడి

రికార్డు గొప్పది. తొలి ఓవర్లో రెండు వికెట్లు కోల్పోయినా, ఓవర్‌కు 12 పరుగులకు పైగా సాధిస్తూ బ్యాటింగ్ చేయడం అతడి సామర్థ్యాన్ని నిరూపిస్తోంది. చివరి వరకు క్రీజులో నిలిచి, ఇన్నింగ్స్‌ను చక్కగా నిర్మించి మ్యాచ్‌ను ముగించాడు" అని గంభీర్ ప్రశంసించాడు.

మొదటి ఓవర్లోనే మ్యాచ్ తేలిపోదు

తొలి ఓవర్లో వికెట్లు తీసినంత మాత్రాన మ్యాచ్ గెలిచినట్లు కాదని గంభీర్ పేర్కొన్నాడు. వెస్టిండీస్ బలమైన టీ20 జట్టు అని, ఆ టీమ్‌ను తక్కువ అంచనా వేయలేమని చెప్పాడు. 40 ఓవర్ల పాటు నిలకడగా ఆడినప్పుడే మ్యాచ్ ఫలితం తేలుతుందని అభిప్రాయపడ్డాడు. మరోవైపు శివమ్ దూబెను నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు పంపడాన్ని గంభీర్ సమర్థించాడు. గతంలోనూ ఈ వ్యూహాన్ని అనుసరించామని, ఒక్క మ్యాచ్ ప్రదర్శన ఆధారంగా దాన్ని మార్చబోమని స్పష్టం చేశాడు. అయితే, 250 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోలేకపోవడం నిరాశ కలిగించిందని అంగీకరించాడు. ఇరు జట్ల మధ్య మూడో టీ20 ఇండోర్‌లో జరగనుంది. సిరీస్ సమంగా ఉండటంతో తదుపరి మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. భారత జట్టు బౌలింగ్‌లో లోపాలను సరిదిద్దుకోవాలని చూస్తుండగా.. హోప్ సారథ్యంలోని వెస్టిండీస్ ఇదే జోరును కొనసాగించాలని భావిస్తోంది.

కోచ్‌తో గొడవ.. జాతీయ జట్టుకు

ఫుట్‌బాల్ దిగ్గజం రొనాల్డో దూరం!

పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డోకు ఎదురుదెబ్బ తగిలింది. జాతీయ జట్టు శిబిరం నుంచి ముందుగానే వెళ్లిపోవడంతో పోర్చుగీస్ ఫుట్‌బాల్ సమాఖ్య (ఎఫ్‌పీఎఫ్) అతడిపై క్రమశిక్షణ చర్యలు ప్రారంభించింది. ఈ కేసును అత్యవసరంగా విచారించాలని నిర్ణయించింది. అయితే, రొనాల్డోకు ఎలాంటి శిక్ష విధించాలనే దానిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. 41 ఏళ్ల రొనాల్డో.. డెన్మార్క్‌తో నేషన్స్ లీగ్ మ్యాచ్‌కు ముందు జట్టు శిబిరాన్ని వీడాడు. జట్టులో తనకు ఎంతసేపు ఆడే అవకాశం ఇవ్వాలనే విషయంలో కోచ్ జార్జ్ జీసస్‌తో విభేదాలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై అక్టోబర్ 9న క్రమశిక్షణ విచారణ ప్రారంభించినట్లు ఎఫ్‌పీఎఫ్ తెలిపింది. తొలుత రొనాల్డోపై తాత్కాలిక సస్పెన్షన్ విధించగా, ఆ తర్వాత మరో చర్య తీసుకున్నట్లు వెల్లడించింది. విచారణ పూర్తయ్యే వరకు వివరాలను బయటపెట్టబోమని స్పష్టం చేసింది.తాను జట్టు శిబిరం నుంచి వెళ్లిపోవడంపై రొనాల్డో ఇప్పటికే సహచర ఆటగాళ్లకు, పోర్చుగల్ అభిమానులకు క్షమాపణలు చెప్పాడు. తన తప్పునకు తగిన శిక్ష విధించాలని ఫుట్‌బాల్ సమాఖ్యను కోరాడు. జట్టు కెప్టెన్ అయినంత మాత్రాన చర్యల నుంచి మినహాయింపు ఉండకూడదని స్పష్టం చేశాడు. నార్వేతో జరిగిన నేషన్స్ లీగ్ మ్యాచ్‌లో పోర్చుగల్ 2-1తో గెలిచింది. అయితే, ఆ మ్యాచ్‌లో రొనాల్డోకు ఆడే అవకాశం రాలేదు. తనకు 30 నిమిషాలు ఆడే అవకాశం ఇస్తానని కోచ్ చెప్పి, ఆ తర్వాత మాట మార్చారని రొనాల్డో ఆరోపించాడు. అలాంటి ఒప్పందం ఏదీ లేదని కోచ్ ఖండించాడు. మరోవైపు, క్లబ్ ఫుట్‌బాల్‌లో రొనాల్డో మళ్లీ సత్తా చాటాడు. అల్ నస్ర్ తరఫున దిరియా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గోల్ చేసి, తన కెరీర్ గోల్స్ సంఖ్యను 980కి చేర్చాడు. ఈ మ్యాచ్‌లో అల్ నస్ర్ 3-0తో విజయం సాధించింది. ఇప్పుడు పోర్చుగల్ సమాఖ్య విచారణలో ఎలాంటి నిర్ణయం వస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

ఆల్ రౌండర్లకు నష్టం చేస్తున్నా..

2027 వరకు ఆ రూల్ కొనసాగించాల్సిందే

దినేశ్ కార్తీక్

ఐపీఎల్‌లో వివాదాస్పదంగా మారిన 'ఇంపాక్ట్ ప్లేయర్' నిబంధనపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) బ్యాటింగ్ కోచ్, మెంటార్ దినేశ్ కార్తీక్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. ఈ నిబంధన వల్ల భారత క్రికెట్‌కు ఆల్ రౌండర్లు కరువవుతున్నారని అంగీకరిస్తూనే, ప్రస్తుత ఐపీఎల్ సైకిల్ ముగిసే 2027 వరకు దీనిని కొనసాగించాలని అభిప్రాయపడ్డాడు. మెగా వేలం తర్వాత ఏర్పడిన సైకిల్ మధ్యలో ఈ నిబంధనను తొలగించడం సరికాదని స్పష్టం చేశాడు. 'క్రిక్‌బజ్'తో మాట్లాడుతూ దినేశ్ కార్తీక్ ఈ విషయంపై తన అభిప్రాయాలను పంచుకున్నాడు. "2025 మెగా వేలం తర్వాత జట్లు ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనను దృష్టిలో ఉంచుకునే తమ కూర్పును సిద్ధం చేసుకున్నాయి. ఇప్పుడు హఠాత్తుగా ఈ నిబంధనను తొలగిస్తే, కొన్ని జట్లకు అన్యాయం జరుగుతుంది. 12 మంది ఆటగాళ్లతో వ్యూహాలు రచించిన జట్ల కన్నా, 11 మందితో బలంగా ఉండే జట్లకు ఇది అనైతిక ప్రయోజనం చేకూరుస్తుంది. అందుకే ఈ సైకిల్ ముగిసే వరకు దీనిని కొనసాగించడమే సరైనది" అని ఆయన వివరించాడు. అయితే, 'ఇంపాక్ట్ ప్లేయర్' నిబంధనపై కార్తీక్ విమర్శలు కూడా చేశాడు. "ఈ రూల్ వచ్చిన కొత్తలో హై-స్కోరింగ్ మ్యాచ్‌లు, హోరాహోరీ ఛేజింగ్‌లతో ఆసక్తికరంగా అనిపించింది. కానీ గత సీజన్‌లో ఆ జోరు తగ్గింది. చాలా మ్యాచ్‌లు ఏకపక్షంగా ముగిశాయి. ఈ నిబంధన దాని ప్రాభవాన్ని క్రమంగా కోల్పోతోంది. ముఖ్యంగా దీనివల్ల భారత జట్టుకు నాణ్యమైన ఆల్ రౌండర్లు లభించే అవకాశాలు తగ్గిపోతున్నాయి" అని కార్తీక్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఏదైనా కొత్త నిబంధనను ఐపీఎల్ సైకిల్ ప్రారంభంలో తీసుకురావాలని, తొలగించాలనుకుంటే సైకిల్ ముగిశాక మాత్రమే చేయాలని సూచించాడు. "నిజానికి ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను కూడా సైకిల్ మధ్యలోనే తీసుకొచ్చారు. ఇప్పుడు దానిని మళ్లీ మధ్యలోనే తీసేయడం అస్సలు అర్థవంతం కాదు. అందుకే 2027 వరకు దీనిని కొనసాగించి, ఆ తర్వాత దానిపై సమీక్ష జరపడం ఉత్తమం" అని దినేశ్ కార్తీక్ చెప్పుకొచ్చాడు.

క్రికెట్ ఫ్యాన్స్‌కు పండగ

భారత్‌లో జరగనున్న బిగ్ బాష్ లీగ్ మ్యాచ్ టికెట్లు వచ్చేశాయ్!

క్రికెట్ అభిమానులకు సరికొత్త అనుభూతిని పంచేందుకు ఆస్ట్రేలియాకు చెందిన ప్రతిష్ఠాత్మక 'బిగ్ బాష్ లీగ్' (బీబీఎల్) తొలిసారిగా భారత్‌లో అడుగుపెడుతోంది. బీబీఎల్ 16వ సీజన్ ఆరంభ మ్యాచ్‌కు చెన్నైలోని ప్రఖ్యాత ఎంఏ చిదంబరం స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. డిసెంబర్ 12న మెల్‌బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కార్చర్స్ జట్ల మధ్య జరగనున్న ఈ చారిత్రక మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ల అమ్మకాలు ఇవాళ్టి నుంచి ప్రారంభమయ్యాయి. భారత్‌లోని అభిమానుల కోసం 'డిస్ట్రిక్ట్ బై జొమాటో' వెబ్‌సైట్‌లో తొలి విడత టికెట్లను అందుబాటులో ఉంచారు. రానున్న రోజుల్లో మరిన్ని టికెట్లను విడుదల చేయనున్నారు. ఆస్ట్రేలియా నుంచి వచ్చే అభిమానుల కోసం 'క్రికెట్ ఆస్ట్రేలియా ట్రావెల్ ఆఫీస్' (సీఏటీఓ) ప్రత్యేకంగా అంతర్జాతీయ ట్రావెల్ ప్యాకేజీలను కూడా ప్రకటించింది. ఇందులో మ్యాచ్ టికెట్లు, బీబీఎల్ మర్చండైజ్‌తో పాటు 4 లేదా 12 రోజుల పర్యటన వివరాలు ఉన్నాయి. గత మే నెలలో చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరిగిన ఐపీఎల్ 2026 మ్యాచ్ కోసం ఐదుగురు సభ్యుల క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ప్రతినిధి బృందం చెన్నైకి వచ్చింది. బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్‌తో కలిసి వారు మ్యాచ్‌ను వీక్షించారు. ఆ పర్యటన సందర్భంగా బీబీఎల్ ఆరంభ మ్యాచ్‌ను చెన్నైలో నిర్వహించాలని సీఏ ప్రతిపాదించగా, బీసీసీఐ అంగీకరించింది. కాగా, పెర్త్ స్కార్చర్స్ జట్టు బీబీఎల్ లో అత్యధికంగా ఆరుసార్లు టైటిల్ గెలిచి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. ఈ చారిత్రక మ్యాచ్‌పై క్రికెట్ ఆస్ట్రేలియా బిగ్ బాష్ లీగ్స్ ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ అలిస్టర్ డాబ్సన్ మాట్లాడుతూ.. "కిక్కిరిసిన స్టేడియం మధ్య జరిగే మ్యాచే బీబీఎల్ కు అసలైన అందం. ఆ అనుభూతిని చెన్నై అభిమానులకు అందించబోతున్నాం. బ్యాటర్ల విధ్వంసం, మైదానంలో నాటకీయత, ప్రపంచ స్థాయి వినోదంతో అభిమానులకు ఇదొక ప్రత్యేకమైన అనుభవాన్ని ఇస్తుంది" అని అన్నారు. భారత్‌లో ఈ మ్యాచ్‌కు అద్భుతమైన డిమాండ్ ఉందని, డిసెంబర్ 12న స్టేడియం పూర్తిగా నిండిపోతుందని అంచనా వేస్తున్నట్లు డాబ్సన్ తెలిపారు. ఆస్ట్రేలియా అభిమానులు కూడా ఈ చారిత్రక క్షణంలో భాగం కావాలని, ఇదొక జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశమని ఆయన పిలుపునిచ్చారు. ఈ మ్యాచ్‌ను ఆస్ట్రేలియాలో సెవెన్ నెట్‌వర్క్, ఫాక్స్ క్రికెట్ ప్రసారం చేయనుండగా, భారత్‌లోని కోట్లాది మంది అభిమానుల కోసం జియోస్టార్ ప్రత్యక్ష ప్రసారం అందించనుంది.

మళ్లీ భారత్‌కు ఆడకపోయినా

నాకేం నష్టం లేదు

షమీ సంచలన వ్యాఖ్యలు!

టీమిండియాలో చోటు దక్కకపోవడంపై సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ కీలక వ్యాఖ్యలు చేశాడు. భారత జట్టుకు మళ్లీ ఆడే అవకాశం రాకపోతే అది తనకు నష్టం కాదని స్పష్టం చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో తన అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడంపైనే దృష్టి పెట్టినట్లు తెలిపాడు. న్యూజిలాండ్ పర్యటనకు భారత టీ20 జట్టును ప్రకటించిన సెలెక్టర్లు.. నాలుగేళ్ల తర్వాత భువనేశ్వర్ కుమార్‌కు అవకాశం ఇచ్చారు. అయితే షమీకి మాత్రం చోటు దక్కలేదు. 2023 వన్డే ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో కీలక పాత్ర పోషించిన షమీ.. చివరిసారిగా 2025 మార్చిలో భారత్ తరఫున ఆడాడు. గాయాల నుంచి కోలుకుని దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నా జాతీయ జట్టులోకి ఎంపిక కావడం లేదు. భువనేశ్వర్‌కు అవకాశం రావడంపై స్పందించిన షమీ.. అతడికి మంచి అవకాశం దక్కిందని చెప్పాడు. అయితే అతడి ఎంపికతో తనకు సంబంధం లేదన్నాడు. ఎక్కడ ఆడే అవకాశం వచ్చినా తన అత్యుత్తమ ప్రదర్శన ఇస్తానని తెలిపాడు. ప్రస్తుతం రంజీ ట్రోఫీ మ్యాచ్‌పైనే తన దృష్టి ఉందని చెప్పాడు. గత రెండుమూడేళ్లుగా బాగా ఆడుతున్నా.. బెంగాల్ తరఫున తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నా.. భారత జట్టులో చోటు దక్కడం లేదని పేర్కొన్నాడు. మరోవైపు, భారత మాజీ క్రికెటర్ వసీం జాఫర్ షమీకి మద్దతుగా నిలిచాడు. అతడిని టెస్టు, వన్డే జట్లలోకి తీసుకోవాలని సూచించాడు. ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ షమీ లాంటి నాణ్యమైన బౌలర్‌ను పక్కనపెట్టడం సరికాదన్నాడు. బుమ్రా, షమీ, సిరాజ్ తన తొలి ఎంపికలని చెప్పాడు. టెస్టు జట్టులో షమీ పునరాగమనాన్ని చాలాకాలంగా ఎదురుచూస్తున్నానని తెలిపాడు. మరోసారి అతడికి అవకాశం దక్కకపోతే భారత జట్టులోకి తిరిగొచ్చే మార్గం మూసుకుపోవచ్చని అభిప్రాయపడ్డాడు.

నా సినిమా టికెట్ ధరలు పెంచవద్దని చెబుతాను

విజయ్ దేవరకొండ



యువ హీరో విజయ్ దేవరకొండ తన చిత్రాల టికెట్ ధరల పెంపుపై కీలక వ్యాఖ్యలు చేశాడు. దసరా కానుకగా విడుదల కానున్న తన తాజా చిత్రం 'రణబాలి' ప్రచార కార్యక్రమాల్లో భాగంగా శనివారం అన్నపూర్ణ స్టూడియోలో మీడియాతో మాట్లాడాడు. తన పరిధిలో ఉన్నంత వరకు సినిమాల టికెట్ ధరలను పెంచనివ్వబోనని ఈ సందర్భంగా స్పష్టం చేశాడు. తాను విద్యార్థిగా ఉన్న సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులే ఇందుకు కారణమని విజయ్ వివరించాడు. "కళాశాల రోజుల్లో మా నాన్న రోజూ పది రూపాయలు ఇచ్చేవాడు. ఆ నగదును పొదుపు చేసి ఐమ్యాక్స్‌లో సినిమాలు చూసేవాడిని. అప్పట్లో టికెట్ ధర రూ.100 పెరిగినప్పుడు ఎంతో బాధపడ్డాను. అందుకే ఇప్పుడు నా సినిమాల టికెట్ రేట్లు పెంచవద్దని నిర్మాతలకు సూచిస్తుంటాను. అవసరమైతే నా లాభాల్లో వాటాను తగ్గించుకోవడానికైనా సిద్ధమే" అని తెలిపాడు. అయితే, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి చిత్రాలకు మాత్రం ఇది మినహాయింపు అని సరదాగా పేర్కొన్నాడు. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రణబాలి'. ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా అక్టోబర్ 16న దసరా పండుగ సందర్భంగా థియేటర్లలోకి రానుంది. బ్రిటిష్ పాలనలో 1876-78 మధ్య రాయలసీమ ప్రాంతంలో సంభవించిన తీవ్ర కరవు నేపథ్యంలో ఈ చిత్రం రూపొందింది. ఇందులో రష్మిక మందన్న కథానాయికగా నటించగా, హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ కీలక ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రానికి అజయ్-అతుల్ సంగీతం అందించారు. బయోపిక్స్‌ల గురించి మాట్లాడుతూ, తనకు ఎప్పటి నుంచో సత్యసాయి బాబా జీవితగాథలో నటించాలనే ఆసక్తి ఉండేదని, కానీ ఆ పాత్రకు అవసరమైన పవిత్రత, సున్నితత్వం తనలో లేవని భావించి వెనక్కి తగ్గినట్లు విజయ్ వెల్లడించాడు. 'పెళ్లి చూపులు' తర్వాత 'రణబాలి' తనకు అత్యంత సంతృప్తినిచ్చిన చిత్రమని పేర్కొన్నాడు. తాను ఇప్పటికే ఈ సినిమాను రెండు మూడు సార్లు వీక్షించానని, సోమవారానికల్లా సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తవుతాయని తెలిపాడు.

8 కోట్ల రూమర్లు నోరు విప్పిన కేజీఎఫ్ హీరోయిన్!

'కేజీయఫ్' సిరీస్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక శ్రీనిధి శెట్టి తన పారితోషికం పై వస్తున్న వార్తలపై క్లారిటీ ఇచ్చారు. ఓ కొత్త సినిమా కోసం తాను ఏకంగా 8 కోట్ల భారీ పారితోషికం డిమాండ్ చేసినట్లు వస్తున్న రూమర్లను అమ్మడు ఖండించారు. తన రెమ్యూనరేషన్ గురించి ప్రచారంలో ఉన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అవన్నీ ఆధారాలు లేని పుకార్లు మాత్రమేనని స్పష్టం చేశారు. 'అంత పెద్ద మొత్తంలో పారితోషికం నేను ఎలా అడుగుతాను? అంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ పరిధి, బడ్జెట్ , పరిశ్రమలోని వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ప్రచారంలోకి వచ్చే ఇలాంటి వార్తలు అవాస్తవమని పేర్కొన్నారు. ప్రతి సినిమాకు తగిన రీతిలో రెమ్యూనరేషన్ తీసుకోవడం సహజమే అని, కానీ కనీస సంబంధం లేని భారీ అంకెలను తన పేరుతో ముడిపెట్టడం సరికాదన్నారు. సినిమా పరిశ్రమలో ఘన విజయం సాధించిన వెంటనే కథానాయికల పారితోషికం ఒక్కసారిగా రెట్టింపైందంటూ ప్రచారాలు జరగడం సర్వసాధారణంగా మారింది. ముఖ్యంగా పాన్-ఇండియా స్థాయిలో సూపర్ హిట్ కొట్టిన హీరోయిన్ల విషయంలో ఇలాంటి రూమర్లు మరింత ఎక్కువగా వినిపిస్తుంటాయి. శ్రీనిధి శెట్టి విషయంలో కూడా 'కేజీయఫ్' రెండు భాగాల భారీ విజయం తర్వాత ఆమె రెమ్యూనరేషన్ పై రకరకాల వదంతులు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అమ్మడు 'కేజీయఫ్' తర్వాత తమిళంలో విక్రమ్ సరసన 'కోబ్రా' చిత్రంలో కనిపించారు. అటుపై మరికొన్ని కన్నడ సినిమాల్లో నటించారు. అయితే కథల ఎంపికలో ఎంతో జాగ్రత్త వహిస్తున్న కన్నడ భామ ప్రాజెక్టుల సంఖ్య కంటే కూడా బలమైన పాత్రలకే ప్రాధాన్యత ఇస్తుంటారు. కేవలం డబ్బు కోసమే కాకుండా కథలో పాత్ర ప్రాధాన్యత , ప్రాజెక్ట్ విలువను బట్టే సినిమాలకు సైన్ చేస్తున్నట్లు తెలిపారు.

'శంభాల' టీమ్ 'కరికాల'.. గ్లామరస్ బ్యూటీ ఎంట్రీ ప్లస్సే!

సినిమాలో కథ ఎంత ముఖ్యమో.. దానికి తగ్గ అట్రాక్షన్ కూడా అంతే ఇంపార్టెంట్. ముఖ్యంగా ఫాంటసీ మూవీల్లో కొత్త వరల్డ్స్ ను చూపించడంతో పాటు ప్రేక్షకులను ఆకట్టుకునే ఎలిమెంట్స్ కూడా ఉండాలి. ఇప్పుడు సందీప్ కిషన్ హీరోగా తెరకెక్కుతున్న కరికాల మూవీ టీమ్ అలాంటి ప్రయత్నమే చేస్తోంది. ఇప్పటికే మంచి హైప్ క్రియేట్ అవ్వగా, రీసెంట్ గా ఆ సినిమాలోకి గ్లామరస్ బ్యూటీ కేథరిన్ థ్రెసా ఎంట్రీ ఇచ్చారు. శంబాల సినిమాతో ప్రేక్షకుల్లో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యుగంధర్ ముని ఇప్పుడు కరికాలతో మ-రోసారి తనదైన ముద్ర వేయడానికి సిద్ధమవుతున్నారు. నిర్మాతలు మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు కలిసి ఆ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రూపొందుతున్న ఆ సినిమాను నార్మల్ స్టోరీతో కాకుండా సోషియో ఫాంటసీ బ్యాక్ డ్రాప్ లో భారీగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు సినిమాపై హైప్ పెంచాయి. ఇప్పుడు ఆ సినిమాలో సందీప్ కిషన్ కు జోడీగా కేథరిన్ థ్రెసా నటించనున్నట్లు మూవీ టీమ్ అనౌన్స్ చేసింది. ఆమెకు వెల్కమ్ చెబుతూ స్పెషల్ పోస్టర్ ను విడుదల చేసింది. సందీప్ కిషన్, కేథరిన్ కలిసి నటించడం ఇదే మొదటిసారి. దీంతో వీరిద్దరి జోడీ స్క్రీన్ పై ఎలా ఉంటుందనే ఇంట్రెస్ట్ మొదలైంది. అయితే సినిమాలో కేథరిన్ రోల్ ఎలా ఉండబోతోంది, కథలో ఆమెకు ఎంత ఇంపార్టెన్స్ ఉంటుందనేది ఇంకా తెలియదు. అయితే కేథరిన్ కు గ్లామర్ రోల్స్ కొత్తేమీ కాదు. గతంలోనూ ఆమె తన అందంతో పాటు యాక్టింగ్ తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అందుకే కరికాలలో ఆమె ఎంట్రీ సినిమాకు ఎక్స్ ట్రా అట్రాక్షన్ గా మారే ఛాన్స్ ఉంది. అయితే గ్లామర్ కే పరిమితం కాకుండా స్టోరీలో ఆమె రోల్ కు ఇంపార్టెన్స్ ఉంటే సినిమాకు మరింత యూజ్ అవుతుంది. ఫాంటసీ వరల్డ్ లో సాగే కథలకు కొత్త రోల్స్, వాటి వెనుక ఉండే సీక్రెట్స్ కూడా ఇంట్రెస్ట్ పెంచుతాయి. ఇక కరికాల మూవీని రెండు పార్టులుగా రిలీజ్ చేయాలని మేకర్స్ డిసైడ్ అయ్యారు. ఫస్ట్ పార్టును 2027 జూలై 2న, రెండో భాగాన్ని అదే ఏడాది అక్టోబర్ 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. అంటే రెండు భాగాల మధ్య దాదాపు నాలుగు నెలల గ్యాప్ మాత్రమే ఉంటుంది. కథపై నమ్మకంతోనే అలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. వరల్డ్ రేంజ్ టెక్నాలజీ, మోడ్రన్ విజువల్ ఎఫెక్ట్స్ తో కరికాల చిత్రాన్ని రూపొందించాలని టీమ్ భావిస్తోంది. శ్రీచరణ్ పాకాల మ్యూజిక్ అందిస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్ లో ప్రేక్షకుల ముందుకు రానున్న ఆ సినిమాకు భారీగా ఖర్చు చేస్తున్నట్లు టాక్ వినిపిస్తున్నా, ఆ రేంజ్ కు తగ్గ రిజల్ట్ రావాలంటే కంటెంట్ స్ట్రాంగ్ గా ఉండాలి. ఆడియన్స్ ను ఫుల్ గా మెప్పించాలి. మరి కరికాల మూవీ ఎలా ఉంటుందో.. బాక్సాఫీస్ వద్ద ఎంతటి విజయం సాధిస్తుందో అంతా వేచి చూడాలి.

హీరోయిన్ల దుస్తులు, శరీరంపై కామెంట్స్.. తీవ్రంగా స్పందించిన మృణాల్

బాలీవుడ్ నటీనటులపై, ముఖ్యంగా హీరోయిన్ల వ్యక్తిగత జీవితాలు, దుస్తులు, శరీరాకృతిని లక్ష్యంగా చేసుకుని పెరుగుతున్న ఆన్‌లైన్ ట్రోలింగ్‌పై నటి మృణాల్ ఠాకూర్ తీవ్రంగా స్పందించారు. తోటి నటీమణులు కత్రినా కైఫ్, కృతి సనన్‌లకు ఆమె బాసటగా నిలిచారు. ప్రతి ఒక్కరికీ తమ జీవితాన్ని ఇష్టానుసారం జీవించే హక్కు ఉంటుందని, ఇతరుల వ్యక్తిగత ఎంపికలను విమర్శించే అధికారం ఎవరికీ లేదని ఆమె స్పష్టం చేశారు. ఇటీవల తన 'పూజా మేరీ జాన్' సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మృణాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రసవానంతర శారీరక మార్పుల కారణంగా కత్రినా కైఫ్ బాడీ షేమింగ్‌కు గురికావడం, ఒక జువెలరీ యాడ్‌లో ధరించిన దుస్తుల కారణంగా కృతి సనన్ విమర్శలు ఎదుర్కోవడం వంటి సంఘటనల నేపథ్యంలో ఆమె స్పందించారు. కత్రినా, కృతి ఇద్దరూ సినిమా రంగానికి ఎంతో సేవ చేశారని, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని గుర్తుచేశారు. "ప్రతి విషయంలోనూ తప్పులు వెతకడం మానుకోవాలి. సోషల్ మీడియాలో కొందరి ప్రవర్తన చూస్తుంటే పిచ్చి పట్టినట్లుంది" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. వారి కృషిని, విజయాన్ని మరిచిపోయి చిన్న విషయాలపై దృష్టి పెట్టడం సరికాదన్నారు. ఒకప్పుడు మహిళలను మాత్రమే ఎక్కువగా విమర్శించేవారని, కానీ ఇప్పుడు పురుషులు కూడా ఇలాంటివి ఎదుర్కొంటున్నారని మృణాల్ పేర్కొన్నారు. కాగా, విమర్శల నేపథ్యంలో కృతి సనన్ నటించిన జువెలరీ ప్రకటనను సంబంధిత సంస్థ ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే.

విద్యార్థులకు అలీ ఫౌండేషన్ అవార్డులు

జనతా న్యూస్, కోరుట్ల: అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్మీడియట్, నీట్, జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అవార్డులు, నగదు బహుమతులు అందజేశారు. వివిధ రంగాల్లో సేవలందించిన ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, వైద్యుడు, అధికారి, ఇమామ్, మౌజన్, ఇస్లామిక్ ఉపాధ్యాయురాలిని సత్కరించారు. కార్యక్రమంలో అలీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండీ మసూద్ అలీ అక్బర్, చీఫ్ ప్యాట్రన్ ఎండీ ఇక్బాల్ అలీ, ప్రధాన కార్యదర్శి ఎండీ యూసుఫ్ అలీ, డాక్టర్ సిద్దిక్ అలీ, మౌలానా అహ్మద్ అబ్దుల్లా ఖాస్మీ, నజీబుద్దీన్, ముఫ్తీ జమీర్ అలీ సబీలీ, డాక్టర్ నజీబ్ ఉల్లా, షేక్ సాబీర్, ఎండీ నసీమ్ సార్, మహమ్మద్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై ఏఐవైఎఫ్ నిరసన

జనతా న్యూస్, బెజ్జంకి, అక్టోబర్ 10: సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు జ్ఞానోదయం కలగాలని కోరుతూ ఏఐవైఎఫ్ బెజ్జంకి మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్ శనివారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, అర్హులైన ప్రతి పౌరుడి ఓటును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో దేశవ్యాప్తంగా ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి 13 కోట్లకు పైగా పేర్లు తొలగించినట్లు నివేదికలు వెలువడ్డాయని పేర్కొన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు వడ్లూరు మల్లేశం, పులి రమేష్, లింగాల మహేష్, శంకర్రావు, రమేష్, మధు, నరేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా ఐదు అడుగుల పెద్ద బతుకమ్మ

జనతా న్యూస్, బెజ్జంకి, అక్టోబర్ 10: బెజ్జంకి మండలం కవంపల్లికి చెందిన సరోజన––రామచంద్రం దంపతులు ఐదు అడుగుల పెద్ద బతుకమ్మను పేర్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిపారు. శనివారం అంబేద్కర్ కూడలి వద్ద సర్పంచ్ బొల్లం శ్రీధర్ బతుకమ్మను ఆవిష్కరించారు. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఇంత పెద్ద బతుకమ్మను శ్రద్ధతో పేర్చడం అభినందనీయమని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావుల నరసయ్య, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నీటి బాలనర్సు, నాయకులు లాడే మల్లేశం, వంగల నరేష్, పరశురాములు, లింగం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భూ రక్షణ సమితి చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా జిల్లెల రమేష్

బాధ్యతలు అప్పగించిన జిల్లా ఇన్‌ఛార్జి వేముగంటి వెంకటస్వామి

హాజరైన భూ రక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుగ్గ మైసన్న

చిగురుమామిడి,జనత న్యూస్:అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని, భూమి లేని నిరుపేదలకు భూములను పంపిణీ చేయాలని భూ రక్షణ సమితి జిల్లా ఇన్‌ఛార్జి వేముగంటి వెంకటస్వామి డిమాండ్ చేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో శనివారం ఆయన అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో భూ రక్షణ సమితి చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన జిల్లెల రమేష్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జిల్లెల రమేష్ మాట్లాడుతూ... పేద ప్రజలకు భూ హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడతానని, తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూ రక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుగ్గ మైసన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిద్దెపాక సిద్దులు, రాష్ట్ర కార్యదర్శులు నల్ల నర్సింగరావు, నత్తి కొర్నెల్, సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చౌదగారి సంజీవ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పాముల రమేష్ పాల్గొన్నారు.

హుస్నాబాద్, చిగురుమామిడిలో వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

పల్లెల్లో వైభవంగా తొలిరోజు బతుకమ్మ వేడుకలు

రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించిన మహిళలు

గౌరమ్మ పాటలతో మార్మోగిన హుస్నాబాద్, చిగురుమామిడి ప్రాంతాలు

సంప్రదాయ వస్త్రధారణతో కోలాహలంగా సాగిన వేడుకలు

హుస్నాబాద్, జనత న్యూస్:తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, ఆడబిడ్డల ఆత్మీయతకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సంబరాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పండుగ తొలి రోజైన 'ఎంగిలిపూల బతుకమ్మ' (చిన్న బతుకమ్మ) వేడుకలను హుస్నాబాద్ పట్టణంతో పాటు చిగురుమామిడి మండల కేంద్రంలో మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.తొలిరోజు వేడుకల్లో భాగంగా ఉదయం నుంచే మహిళలు ప్రకృతిసిద్ధంగా లభించే తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలను సేకరించారు. ఎంతో నైపుణ్యంతో తీరొక్కరకాల పూలతో

బతుకమ్మలను అందంగా అలంకరించి సింగారించారు.హుస్నాబాద్ పట్టణంలోని అన్ని వార్డులతో పాటు, చిగురుమామిడి మండలంలోని గ్రామాల్లోనూ మహిళలు పట్టుచీరలు, సాంప్రదాయ వస్త్రధారణతో ముస్తాబై కూడళ్ల వద్దకు భారీగా తరలివచ్చారు.సాయంత్రం వేళ బతుకమ్మల చుట్టూ చేరి అమ్మవారిని కీర్తిస్తూ భక్తితో పాటలు పాడుతూ చప్పట్లతో లయబద్ధంగా ఆడారు. "గౌరమ్మ.. గౌరమ్మ ఉయ్యాలో.. బంగారు గౌరమ్మ ఉయ్యాలో" అంటూ మహిళలు ఆలపించిన పాటలతో వాడవాడలా పండుగ వాతావరణం నెలకొంది. తొలి రోజు నైవేద్యంగా సమర్పించే సద్దులు, అటుకులు, నూకలను అమ్మవారికి నివేదించి పూజలు నిర్వహించారు. బతుకమ్మ పండుగ మొదటి రోజే గ్రామీణ ప్రాంతాలు మహిళల కోలాహలంతో కళకళలాడాయి.

అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

జనతా న్యూస్, కరీంనగర్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స్ మైదానంలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అండ్ కాలేజెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఆయన తన సతీమణి డాక్టర్ వి. వనజా నరేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబమని, ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థినులు అందంగా అలంకరించిన బతుకమ్మలను తీసుకువచ్చి, జానపద గేయాలకు నృత్యాలు చేశారు. బతుకమ్మ ఆటలతో పాటు దాండియా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

విగ్రహాల ప్రతిష్ఠాపన, ఊరేగింపులకు పోలీసుల ముందస్తు సమాచారం తప్పనిసరి

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

హుస్నాబాద్ ఏసీపీ సదానందం

హుస్నాబాద్,జనత న్యూస్:దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను భక్తులందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని హుస్నాబాద్ ఏసీపీ సదానందం పిలుపునిచ్చారు.ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మండపాల నిర్వాహకులు పోలీసుల మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.విగ్రహాల ప్రతిష్ఠాపన, ఊరేగింపులు నిర్వహించదలచిన నిర్వాహకులు ముందుగా తెలంగాణ పోలీస్ పోర్టల్ ద్వారా సమాచారం అందించి, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఇంటిమేషన్ ఫారాలను సమర్పించాలని ఏసీపీ సూచించారు.రహదారులు, కాలిబాటలు, ప్రజలు, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించే ప్రదేశాల్లో మండపాలను ఏర్పాటు చేయకూడదని తెలిపారు. ప్రతి మండపం వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, బాధ్యతాయుతమైన వాలంటీర్లను నియమించి వారి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో అందజేయాలన్నారు.అలాగే విద్యుత్ కనెక్షన్ల కోసం సంబంధిత శాఖ అధికారుల అనుమతి పొంది, అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. డీజేలు, అధిక శబ్దంతో కూడిన లౌడ్‌స్పీకర్ల వినియోగానికి అనుమతి లేదని, కేవలం నిబంధనలకు అనుగుణంగా మాత్రమే శబ్ద పరికరాలను వాడాలని స్పష్టం చేశారు. మత సామరస్యానికి భంగం కలిగించే వ్యాఖ్యలు, వివాదాస్పద పాటల ప్రసారాలను నిషేధించామని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి విగ్రహాలనే ఉపయోగించాలని కోరారు.సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని, నిర్ధారణ కాని వార్తలను ఫార్వర్డ్ చేయవద్దని హెచ్చరించారు.అంతేకాకుండా మండపాల వద్ద లక్కీ డ్రాలు, బహుమతుల స్కీములు వంటి ఆకర్షణీయ కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని, ప్రజలందరూ పోలీసులకు సహకరించి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఏసీపీ విజ్ఞప్తి చేశారు.

హుస్నాబాద్‌లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు..

పట్టించుకోని ప్రభుత్వం

బీఆర్ఎస్ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి

హుస్నాబాద్,జనత న్యూస్:హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో పగలు, రాత్రి అనే తేడా లేకుండా బెల్ట్ షాపుల్లో ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు సాగుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి విమర్శించారు.శనివారం ఆయన ఒక ప్రకటనలో ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.అధికారిక మద్యం దుకాణాల నుంచి భారీగా మద్యాన్ని తరలించి, బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు అమ్ముతూ ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. గ్రామాల్లో ఇంత జరుగుతున్నా స్థానిక ఎక్సైజ్ అధికారులకు ఇవి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవడానికి అధికారులు ఎందుకు వెనకంజ వేస్తున్నారని, ఎవరి ఒత్తిళ్ల వల్ల దాడులు ఆగిపోతున్నాయని నిలదీశారు.సమయంతో సంబంధం లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు మద్యం ఏరులై పారుతోందని, కానీ అన్నదాతలకు మాత్రం సరిపడా



కరెంట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి, కేవలం ప్రభుత్వ ఆదాయంపైనే ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఆరోపించారు. రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం తాగి యువకులు రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని, ఎన్నో కుటుంబాలు రోడ్డున పడి విషాదంలో మునిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్రమత్తు వీడి, అనధికార బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాలని మల్లికార్జున రెడ్డి డిమాండ్ చేశారు.

ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరాహార దీక్ష

జనతా న్యూస్, కరీంనగర్: ఓటు హక్కు పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా పోరాటం చేస్తున్న ఏఐసీసీ, టీపీసీసీ నాయకులకు మద్దతుగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్‌లో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కును కాలరాస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీలపై లాఠీచార్జి చేసి అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఓట్ల తొలగింపు, ఎన్నికల్లో అక్రమాలపై పారదర్శక విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షలో పాల్గొన్న వైద్యుల అంజన్ కుమార్, ఆకారపు భాస్కర్ రెడ్డి, అబ్దుల్ రెహమాన్, పర్వత మల్లేశం, వరాల నర్సింగం, కాంతాల జగన్ రెడ్డి, మూల జయపాల్, దన్నసింగ్, కామిరెడ్డి రాంరెడ్డి, సాయిని తిరుపతి, లాయికు, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, గట్టు ప్రశాంత్, కలీముద్దీన్, పడిశెట్టి భూమయ్య, చింతల ఎల్లారెడ్డి, మిర్యాల శ్రీధర్ రెడ్డి, అందె శంకర్, పట్టెం రాజేష్, పున్న అనిల్, జాకీ, భూపతి శ్రీనివాస్, జీఎస్ ఆనంద్, హైమద్, తాండ్ర శంకర్ తదితరులకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రహమతు హుస్సేన్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల నరసయ్య, ఎండీ తాజ్, కర్ర రాజశేఖర్, శ్రావణ్ నాయక్, అహమ్మద్ అలీ, వెన్నం రజిత రెడ్డి, ఫహాద్, ఆకుల ఉదయ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, సరిల్లా రతన్ రాజు, జల్లోజు శ్రీనివాస్, అమేర్, వేమారపు శ్రీనివాస్, మూల కృష్ణారెడ్డి, ఇమ్రాన్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నిహాల్, సలీముద్దీన్, మాలోతు మహాలక్ష్మి, స్వప్నశ్రీ, గడప శ్రీనివాస్, ఇమ్రాన్ ఘని, శుకూర్, చిలుక హనుమంత రెడ్డి, మాజీదు అలీ ఖాన్, ఎం.ఏ. కరీం, గడ్డం శ్రీనివాస్, పాషా, రూపీ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి అంజయ్య గౌడ్, హాజీ, కోడూరు రవీందర్ గౌడ్, మమత, మార్కరాజు, జిలకర రమేష్, వీర దేవేందర్, సత్రం శ్రీకాంత్, కుంభాల రాజకుమార్, నూనె గోపాల్ రెడ్డి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మకు కరీంనగర్ చేనేత పట్టుచీరల సమర్పణ

జనతా న్యూస్, కరీంనగర్, అక్టోబర్ 10: విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్‌కు చెందిన చేనేత పట్టుచీరలను శనివారం సమర్పించారు. అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి నేతృత్వంలో, దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు జి.వి. నాగేశ్వరరావు, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు, కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెతుకు సత్యం దంపతులు పది రోజులపాటు పది చేతులతో నేసిన పట్టుచీరలను అమ్మవారికి సమర్పించారు. చేనేత కళాకారుల నైపుణ్యంతో తయారైన ఈ చీరలను ఆలయ అర్చకులు అమ్మవారికి అలంకరించనున్నట్లు మెతుకు సత్యం తెలిపారు. పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయంలో భాగంగా ప్రతి ఏటా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, వనం విశ్వనాథం, దుష్యంతల, బొల్ల శివశంకర్, రాపోలు సుధాకర్, బొద్దుల లక్ష్మణ్, గుర్రం శ్రావణ్ కుమార్, గుంటక రూప, మెతుకు మంజుల రాణి, పోరండ్ల శారద, నోముల రేఖ, చిన్నకోట్ల స్వప్న, గుర్రం విశ్వేశ్వర్ రావు, కర్నాటి విజయ్, కైరంకొండ ఉదయ్, మెతుకు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారవేత్తలకు మానసిక ప్రశాంతతపై అవగాహన సదస్సు

జనతా న్యూస్, కరీంనగర్, అక్టోబర్ 10: వ్యాపారంలో విజయం సాధించడంతో పాటు మానసిక ప్రశాంతతతో జీవించడం కూడా ముఖ్యమని బ్రహ్మకుమారీస్ సేవాకేంద్ర నిర్వాహకులు బి.కె. విజయలక్ష్మి, బి.కె. మనీషా, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిట్టిమల్ల శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్‌లోని కిసాన్‌నగర్ మైత్రి కన్వెన్షన్‌లో ఆదివారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సహకారంతో వ్యాపార, వాణిజ్య వర్గాల కోసం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు శనివారం వెల్లడించారు. రాజయోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు జరిగే సదస్సులో బిజినెస్ వింగ్ జాతీయ సమన్వయకర్త బ్రహ్మకుమారి దీప వ్యాపారంలో విజయం, సంతృప్తికరమైన జీవనంపై అవగాహన కల్పించనున్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ కోలగాని శ్రీనివాస్ పాల్గొని మార్గదర్శనం చేయనున్నారు.

యాదగిరిగుట్టలో నేటి నుండి దేవీ నవరాత్రి ఉత్సవాలు

11 నుంచి 20 వరకు తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు

ఉత్సవాల కారణంగా తొమ్మిది రోజులు రుద్ర హోమం రద్దు

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో దేవీ నవరాత్రి ఉత్సవాలకు అంతా సిద్ధమైంది. కొండపైన ఉన్న పర్వతవర్ధనీ సమేత రామలింగేశ్వరస్వామి క్షేత్రంలో ఆదివారం నుండి ఈ నెల 20 వరకు తొమ్మిది రోజుల పాటు శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాలను నిర్వహించనున్నారు. నవరాత్రి పూజల్లో(9 రోజులు) పాల్గొనే టికెట్ ధరను రూ.1,116 గా నిర్ణయించగా.. ఒక టికెట్ పై దంపతులకు మాత్రమే ప్రవేశం కల్పించనున్నారు. సప్తశతి పారాయణం టికెట్ ధర రూ.116 గా నిర్ణయించగా.. నవరాత్రుల్లో ఏదైనా ఒక రోజు సప్తశతి పారాయణంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. అలాగే లక్ష కుంకుమార్చన టికెట్ ధర రూ.116 కాగా.. ఒక్క రోజు లక్షకుంకుమార్చన పూజలో పాల్గొనడానికి అవకాశం కల్పించారు. ఇక ఈ నెల 20 వరకు జరిగే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా.. ఆదివారం ఈ నెల 20 వరకు భక్తులచే జరిపించే 'రుద్ర హోమం'ను తాత్కాలికంగా రద్దు చేశారు.

గంగుల నివాసంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

జనతా న్యూస్, కరీంనగర్, అక్టోబర్ 10: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయ పాటలు, ఆటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో గంగుల కమలాకర్ సతీమణి గంగుల రజిత, కుటుంబ సభ్యులు శారద, గీత, సునీత తదితరులు పాల్గొన్నారు.

45వ డివిజన్‌లో బతుకమ్మ సంబరాలు

కరీంనగర్ నగరంలోని 45వ డివిజన్‌లో కార్పొరేటర్ గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగుల కమలాకర్ హాజరై బతుకమ్మను ఎత్తుకొని వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీక అని అన్నారు. పండుగలు ప్రజలందరినీ ఒకచోట చేర్చి సంతోషాలను పంచుతాయని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో స్థానిక మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

పత్తెం శ్రీనివాస్‌కు గౌరవ డాక్టరేట్

చిగురుమామిడి,జనత న్యూస్:సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేసిన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త పత్తెం శ్రీనివాస్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. గత 26 ఏళ్లుగా ఆయన అందిస్తున్న సామాజిక సేవలు, విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయడం, చైతన్య కార్యక్రమాలు నిర్వహించడాన్ని గుర్తిస్తూ 'యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్‌షిప్ ఌ ఎక్సలెన్స్' ఆయనకు 'డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్' గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది.చెన్నైలోని కృష్ణగాన సభ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో యూనివర్సిటీ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ కే.వెంకటేశన్, జాయింట్ డైరెక్టర్ గౌని నరసింహగౌడ్, ప్రపంచ శాంతి సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పర్వీందర్ సింగ్‌లతో పాటు పలువురు ప్రముఖుల చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. అంతర్జాతీయ స్థాయిలో శ్రీనివాస్‌కు గుర్తింపు లభించడం పట్ల మండల ప్రజలు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా వ్యాసరచన, లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ పోటీలు

జనతా న్యూస్, కరీంనగర్, అక్టోబర్ 10: పోలీస్ ఫ్లాగ్ డే--2026 సందర్భంగా నిర్వహిస్తున్న వ్యాసరచన, లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ పోటీల్లో విద్యార్థులు, యువత, పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ పిలుపునిచ్చారు. పోలీసుల సేవలు, త్యాగాలు, ప్రజా భద్రత, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే పోటీల లక్ష్యమని తెలిపారు. 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు తెలుగు, ఉర్దూ, ఆంగ్ల భాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. డిగ్రీ, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సోషల్ మీడియా దుర్వినియోగం, తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చడంలో పౌరుల పాత్ర వంటి అంశాలపై పోటీలు ఉంటాయి. పోలీసుల సేవలు, ప్రజా భద్రత, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై గరిష్ఠంగా మూడు నిమిషాల నిడివితో లఘు చిత్రాలు రూపొందించవచ్చు. పోలీసుల విధులు, ట్రాఫిక్ నిర్వహణ, శాంతిభద్రతలు, పోలీసు--ప్రజల సంబంధాలపై ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తారు. ఎంపికైన ఉత్తమ ఎంట్రీలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించి ప్రతిభా ధ్రువపత్రాలు అందజేస్తారు. లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ ఎంట్రీలను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అక్టోబర్ 20వ తేదీలోగా పోలీస్ కమిషనర్ కార్యాలయానికి పంపించాలని సూచించారు. అక్టోబర్ 21న పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించనున్న నేపథ్యంలో విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com